



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు 14

## అన్ని వర్గాల అభివృద్ధి ,సంక్షేమం
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశంలో బిజెపి ఓటు చోరీ : ఎంపీ డాక్టర్ మల్లు రవి
- ప్రభుత్వ బీసీ హాస్టల్ భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ సిఎస్ఆర్ నిధుల నుండి రూ.4 కోట్లు కేటాయింపు
- వసతి గృహ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 14) అన్ని వర్గాల అభివృద్ధి ,సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణలు అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతిని కాంక్షించి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు, ఆమనగల్లు పట్టణంలోని బీసీ వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో, బీసీ బాలుర వసతి గృహ స్థానంలో, ప్రభుత్వ బీసీ హాస్టల్ భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధుల నుండి రూ 4 కోట్లతో చేపట్టిన భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేశురాం, అరబిందో ఫార్మసీ ప్రతినిధులు సదాశివరెడ్డి, నిత్యానంద రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మిగతా 2లో

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాలు ఉన్నందున ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 14)ః** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిగతా 3లో

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

- వర్షాల దృష్ట్యా వాటర్‌ప్రూఫ్ టెంట్లు - అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు14):** జిల్లా ప్రజలు ఉత్సాహంగా పాల్గొనేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి స్పష్టం చేశారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని సదుపాయాలు సిద్ధం చేయాలని, ముఖ్యంగా వాటర్‌ప్రూఫ్ టెంట్లతో పాటు విద్యుత్, మైక్ వ్యవస్థలు నిరంతరాయంగా పనిచేయాలన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సమీక్షించారు. అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియలతో కలిసి వేదిక, గ్యాలరీలు, స్టాళ్ల ఏర్పాట్లు, విద్యుత్-మైక్ సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మిగతా 3లో

## హిమాయత్ సాగర్ జలాశయం
# 10 గేట్లును తెరిచిన అధికారులు

- నదిలో పెరిగిన ప్రవాహం నది పరివాహక ప్రాంతంలోఉన్న ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు
- వరద నీటిలో మునిగిపోయిన ఇండ్లు



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 14)ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు హిమయత్ సాగర్ జలాశయం 10 గేట్లు నాలుగు అడుగుల మేర పైకి ఎత్తారు. ఇన్ఫ్లో 13వేల క్యూసెక్కులు వరద నీరు ఎగువ ప్రాంతం నుండి చెరువులోకి చేరడంతో. దిగువ ప్రాంతానికి 13400 క్యూసెక్కులని 10 గేట్ల ద్వారా ఈసీ నదిలో కి జలాశయం అధికారులు వదిలారు. మిగతా 2లో

# రెడ్ అలెర్ట్ పై ఫుల్ అలెర్ట్...

- వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లడంతో ప్రజలకు జాగ్రత్తలు చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ - దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ పిల్లి వాగు వద్ద జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రాణనష్టం జరుగకుండా భద్రతలకు చర్యలు
- పంటలు నష్టపోతే పరిహారంపై దృష్టి - వికారాబాద్ జిల్లాకు వాతావరణ శాఖ ప్రకటించిన రెడ్ అలెర్ట్‌పై ఫుల్ అలెర్ట్‌గా జిల్లా యంత్రాంగం పనిచేస్తోంది - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 14): భారీ వర్షాల ప్రకటన నేపథ్యంలో గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలో ని బుద్లాపూర్ పిల్లి వాగును పరిశీలించారు.దోమ మండలపరిధిలో ని బుద్లాపూర్ పిల్లి వాగు పొంగు పొర్లుతున్న వాగును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మిగతా 3లో

## అన్ని వర్గాల అభివృద్ధి ,సంక్షేమం

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎంబీసీ చైర్మన్ బాలాజీ, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, గుర్రం కేశవులు,జగన్, మానయ్య, తాసిల్దార్ సిహెచ్ లలిత,మున్సిపల్ కమిషనర్ శంకర్, వివిధ మండలాల నాయకులతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యేలు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం విద్య ,వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుందన్నారు, పట్టణంలో నడిబొడ్డున ఉన్న బీసీ వసతి గృహనిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు, గత ప్రభుత్వ ఉదాసీనత వల్ల విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, పేదల ఆరోగ్యం పరిరక్షణ ,విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు,అధికారాన్ని అడ్డుపెట్టుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ఓటు చోరీకి పాల్పడుతుందని నాగర్ కర్నూల్ పార్ల మెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి ఆరోపించారు. బీహార్ లో ముందుగానే ఓటమి గ్రహించి ఈసీని అడ్డం పెట్టుకొని పెద్ద ఎత్తున కుట్రలు సాగిస్తుందని ఆయన మండిపడ్డారు. ఓటు చోరీపై ఇండియా కూటమి దేశవ్యాప్తంగా చేసే పోరాటానికి ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. బీహార్ లో తమకు అనుకూలంగా లేని లక్షల ఓట్లను తొలగించారని మండిపడ్డారు. బ్రతికున్న వారి పేర్లను కూడా చనిపోయిన వారి జాబితాలలో చేర్చారని ఆయన ఆరోపించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి చేటు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన సాగిస్తుందని మల్లు రవి పేర్కొన్నారు. ఆమనగలు పట్టణంలో ఏసిపి, సబ్ ట్రెజరీ కార్యాలయాలను త్వరలోనే ఏర్పాటు చేయించి భవనాలు నిర్మిస్తామని చెప్పారు. కళాశాల భవన అసంపూర్తి పనులు పూర్తి చేయించి వినియోగంలోకి తెస్తామన్నారు. బీసీ హాస్టల్ భవన నిర్మాణ పనులు వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయించి తిరిగి పునరుద్ధరిస్తామని చెప్పారు. ఆమనగల్లు ప్రాంతంలో 10 ఎకరాలలో త్వరలో బిస్కెట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. బీసీల శ్రేయస్సు కాంక్షించి సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే కేంద్రం మోకాళ్లు ఒడ్డు తుందని మలురవి మండిపడ్డారు. రిజర్వేషన్ల సాధనకు రాజకీయాల కతీతంగా బీసీలంతా ప్రభుత్వంతో కలిసి రావాలని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకునే వారిని ప్రజలు క్షమించారన్నారు. ఆమనగల్లును విద్య హబ్ గా మారుస్తామని చెప్పారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతామన్నారు. ఆమనగలు అభివృద్ధికి బీజం వేశామని అది నిరంతరం కొనసాగుతుందన్నారు. విపక్షాలు ప్రజా సమస్యలను ప్రస్తావించడం తప్పులేదు కానీ అదే పనిగా ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధి విషయంలో మల్లురవి చూపిస్తున్న చొరవ అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

## సుద్ధపల్లి వాగును పరిశీలించిన ఇబ్రహీంపట్నం ఏసిపి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామసమీపంలోని వాగును గురువారం ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా మాడ్గుల సి.ఐ వేణుగోపాల్, ఎస్.ఐ రాఘవేందర్‌గౌడ్, మండల ఆదివాసి కాంగ్రెస్ (ఎస్‌టి సెల్) అధ్యక్షులు కిషన్‌సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు నేనావత్ రవీందర్‌నాయక్, సుద్ధపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య తదితరులతో కలిసి వాగులో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి రాజు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో వాగులో నీటి ప్రవాహం పెరిగే అవకాశమున్నందున వాహనదారులు , ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండ ముందస్తు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం మండల ఆదివాసి కాంగ్రెస్ (ఎస్‌టి సెల్) అధ్యక్షులు కిషన్‌సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు నేనావత్ రవీందర్‌నాయక్‌లు వాగుపై వంతెన నిర్మాణ ఆవశ్యకతను ఏసిపికి వివరించారు. ఈ వాగుపై వంతెన లేక ప్రతియేటా మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల ప్రజలే కాకుండ సమీప మండలాల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నట్లు ఇటీవలే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించడం జరిగిందని తెలిపారు. ఏసిపి రాజు, సి.ఐ వేణుగోపాల్‌లు సుద్ధపల్లి వాగును సందర్శించిన సమయంలో ఆయన వెంట ఎస్.ఐ రాఘవేందర్, సమీప పొలాల రైతులు, పలువురు వాహనదారులు ఉన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో గురువారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారాయణ స్కూల్ లోని చిన్నారులు రాధాకృష్ణుల వేషాధారణలో నృత్యాలు నృత్యాలు చేసి అందర్నీ అలరించారు. అనంతరం స్కూల్ ఆవరణలో చిన్నారులచే ఉట్టి కొట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ స్కూల్ జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని, విద్యార్థులకు శ్రీకృష్ణుడి జీవిత చరిత్రను వివరించారు. శ్రీకృష్ణుడు తల్లి ప్రేమకు, ఆప్యాయతకు ప్రతిబింబం అని, కృష్ణుడి జీవిత గాథ ధర్మానికి మార్గదర్శనమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### భారీ వర్షాల నేపథ్యంలో.. నందిగామలో కంట్రోల్ రూం ఏర్పాటు

నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం గావించి ఎలాంటి ప్రాణ, ఆస్థినష్టం జరుగకుండ, ప్రజలు ప్రమాదాల బారినపడకుండ తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుచేసినట్లు తహసీల్దార్ రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు, ఎవేని ప్రమాదాలు చోటుచేసుకుంటే వెంటనే సమాచారం అందించేందుకు వీలుగా కంట్రోల్ రూమ్‌లో సీనియర్ అసిస్టెంట్ ఉదయ్‌కుమార్ 8019884605కు గాని జూనియర్ అసిస్టెంట్‌లు ప్రవీణ్ 9642135871 లేదా రమేష్ 9866023923 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని తహసీల్దార్ రాజేశ్వర్ తెలిపారు.భారీ వర్షాలతో ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు.ఈ మేరకు తహసీల్దార్ రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు





కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు14): గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు కొందుర్గు మండలంలోని వాగులు పొంగిపొర్లుతున్నాయి. మండల పరిధిలోని తంగళ్లపల్లి-వెంకిర్యాల మధ్యన ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో వాగును ఎవరు దాటవద్దని, వాగు వద్ద ఉన్న రహదారికి అడ్డంగా వాహనాలు నిలిపారు. అలాగే విశ్వనాథ్‌పూర్-తంగళ్లపల్లి మధ్యన ఉన్న వాగు పొంగి పొర్లుతుంది. కొందుర్గు మండల కేంద్రం శివారులో గంగన్నగూడ రోడ్డులో ఉన్న వాగు ఉధృతంగా పొంగి పొర్లుతుంది. వాగు ఉధృతికి రోడ్డు కోసుకుపోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. విషయాన్ని తెలుసుకున్న ఇంఛార్జి ఎంపిడివో ఎం గణపతి, స్థానిక ఎస్సై రవీందర్ నాయక్‌లు హుటాహుటిన చేరుకొని, గంగన్నగూడ రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించారు. ఉమ్మెంత్యాల-లాలాపేట్ మధ్యన ఉన్న వాగు, ఉత్తరాస్‌పల్లి-టేకులపల్లి గ్రామాల మధ్యన ఉన్న వాగు పొంగి పొర్లుతుంది. మండల పరిధిలోని పర్వతాపూర్‌లో ఉన్న మంజుల వాగు, పులుసుమామిడిలో ఉన్న చెరువు అలుగుపారుతుంది. మండల పరిధిలోని ఉత్తరాస్‌పల్లిలో గ్రామానికి చెందిన మహమ్మద్ ముబిన్ ఇల్లు కూలిపోయిందని గ్రామస్థులు తెలిపారు. తహశీల్దార్ రమేష్ కుమార్, ఇంఛార్జి ఎంపిడివో ఎం గణపతి, ఎస్సై రవీందర్‌నాయక్‌లు అన్ని వాగుల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేయించారు. వాగులను ఎవరు దాటవద్దని అన్ని గ్రామాల్లో చాటింపు వేయించారు. బుధవారం వరకు కొందుర్గు మండలంలో 151ఎంఎం వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## లార్డ్స్ ఒలంపియాడ్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 14):బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులందరు శ్రీకృష్ణుడి మరియు గోపికల వేషధారణతో వచ్చి ప్రాంగణమంతా పండగ వాతావరణంగా సృష్టించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప మరియు వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ముందు తరాలకు చాటి చెప్పడం మన కనీస కర్తవ్యం అని, శ్రీకృష్ణ భగవానుడు భోధించిన శ్రీమద్ భగవద్గీత ను పాటించాలాని కోరారు. భారతీయ పండుగలను వాటి ప్రాముఖ్యతను, ఆ పండగలను జరుపుకునే విధానాన్ని చిన్నారులైన విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ జలాశయం

# 10 గేట్లను తెరిచిన అధికారులు



**మొదటిపేజీ తరువాయి...** హిమాయత్ సాగర్ జలాశయం ఆయకట్టు గేట్లను తెరవడంతో ఈసీ నది పరివాహక ప్రాంతాలను బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర , ఆర్డిఓ వెంకటరెడ్డి, రాజేంద్రనగర్ తాసిల్దార్ రాములు లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. సిబ్బందితో లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు. ముంపు ప్రాంతాల లో నివసించే ప్రజలను కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 2 పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజనాలు మరియు అన్ని వసతులు కల్పిస్తామని కమిషనర్ తెలిపారు. ఈసీ నది పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతంలో ఉండేవారు తమ నివాసాలను వదిలి పునరావాస కేంద్రాల్లో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ రాములు, మునిసిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి...** గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతేక్ జైన్ , జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి కోడంగల్ నుండి పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయని, ఎక్కడ ఎలాంటి సమస్య జరుగలేదని, పరిగి, కోడంగల్ ,వికారాబాద్, తాండూర్ నియోజక వర్గంలలో లోత్తట్టు ప్రాంతాలలో పట్టిష్ట చర్యలు చేపడుతున్నట్లు, అనంతగిరి ప్రాంతాన్ని మూసివేస్తున్నట్లు, బోటింగ్, ట్రెక్కింగ్ ఉండదని, పర్యాటకులు ఎవ్వరు కూడా అనంతగిరికి రాకుడదని సూచించామని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 48 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఆర్డీఓ వాసు చంద్ర,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చిన అధికారులు

సూర్య కథనానికి స్పందన



రోడ్డు పక్కన పడిన గుంతను పరిశీలిస్తున్న అధికారులు.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): ప్రమాదం అంచులో ప్రయాణం ఆదమరిస్తే అంతే సంగతి అనే సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. గురువారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డిలు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో సమస్యనుపరిష్కరించారు. తిమ్మాయపల్లి, రాకొండ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డు కోతకు గురైన సందర్భంగా ప్రభుత్వ అధికారులు దోమ మండల తాహసిల్దార్ గోవిందమ్మ, ఆర్అండ్‌బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయత్ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్‌లు స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి మరమ్మత్తులు చేయించారు. తిమ్మాయపల్లి పంచాయతీ కార్యదర్శి వాణి పర్యవేక్షణలో గుంతలో మట్టిని పోసి పూడ్చారు.

# రెడ్ అలెర్ట్‌పై ఫుల్ అలెర్ట్...

**మొదటిపేజీ తరువాయి...** ప్రజలకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రజలు పెద్ద పెద్ద భవనాల వద్ద ఉండరాదని, చెట్లు వద్ద కూడా ఉండరాదన్నారు. పిడుగులు పడే అవకాశం ఉందని కావున ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. రైతులు పశువులను పశుగ్రాసం కోసంబయటకు తీసుకెళ్లరాదన్నారు. వాగులు, వంకలు, ఎక్కువగా ఉధృతంగా ప్రవహిస్తే అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎరైవనా కొట్టుకపోతున్నట్లు, ఏమైనా ప్రమాదం జరిగినా కాపాడేందుకు సిద్ధంగా రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోతే పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల ద్వారా సమన్వయం చేసుకుని రక్షణ చర్యలతో అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్,ఆర్డీవో వాసుచంద్ర, సీఐ శ్రీనివాస్ రెడ్డి, దోమ మండల కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ వర్యా సురేష్, గోపాల్, రాజు, వికేశ్, తదితరులుఉన్నారు.



బుద్లాపూర్ పిల్లి వాగు వద్ద భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లడంతో ప్రజలకు పలు సూచనలు సలహాలు చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

**మొదటిపేజీ తరువాయి...**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్స్) డా. కె. కేశవరావు ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు సందేశం ఇస్తారు. వర్షాల దృష్ట్యా వాటర్‌ప్రూఫ్ టెంట్లు, తగిన కుర్చీలు, వేదిక అలంకరణ, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ.విజయ కుమారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశ విభజన గాయాల స్మారక దినం : మేడ్చల్ జిల్లాలో ఘన నివాళి

**● నాగారం రాంపల్లి చౌరస్తాలో బీజేపీ నేతృత్వంలో అఖండ భారత్ సంకల్ప కార్యక్రమం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 14): 2021లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 14న "దేశ విభజన గాయాల స్మారక దినం"గా ప్రకటించారు. ఈ సందర్భంగా, 1947లో భారత ఉపఖండ విభజనలో చోటుచేసుకున్న హింస, సామూహిక వలసలు, మానవ నష్టాలను స్మరించుకుంటూ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీలో గురువారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా రూరల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కన్వీనర్ గాలి సంపత్ యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. దేశ ఏకతా, చారిత్రక వారసత్వంపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, 1947లో దేశ విభజన సమయంలో ప్రాణాలు అర్పించినవారికి నివాళులు అర్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. కన్వీనర్ గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ "చరిత్ర గుండెల్లో మరుపురాని మారణహోమం, మతం నీడలో విడిపోయిన సౌభ్రాతృత్వం, లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్న దుర్దినం.. అఖండ భారత్ ముక్కలైన చీకటి రోజు, భారతమాత హృదయాంతరాల్లో శాశ్వత గాయం" అని అభిప్రాయపడ్డారు. విభజన వల్ల ఏర్పడిన బాధలను గుర్తుచేసి సమాజంలో శాంతి, ఏకతా, సామరస్యాన్ని ప్రోత్సహించడం, కొత్త తరాలకు చరిత్ర అవగాహన కల్పించడం ముఖ్యమని చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు, మ్యూజియంలు, ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్ర ప్రదర్శనలు, డాక్యుమెంటరీలు, జ్ఞాపక ప్రార్థనలు నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభా దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులు హైమా రెడ్డి, బోడ శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మి




వేణుగోపాల్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేంద్ర యాదవ్, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షుడు తోట నరేష్ పటేల్, ఘట్కేసర్ మండల అధ్యక్షులు బసవరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## డాక్యుమెంట్లు పోయినవి..

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా...!
వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం మిట్ట కంకల్ గ్రామానికి చెందిన మొర్రి పెద్ద రామచంద్రయ్య తండ్రి అంతయ్య కు చెందిన భూమి సర్వే నంబర్ **59** లో **2.08** ఎకరాలు,
సర్వే నంబర్ **49** లో **0.11** ఎకరాలు,
సర్వే నంబర్ **68** లో **0.17** ఎకరాలు,
సర్వే నంబర్ **67**లో **2.25** ఎకరాలు,
మొత్తం **5.11** ఎకరాల భూమికి సంబంధించిన ధరణి ఒరిజినల్ పట్టా పాస్ బుక్కులు తన స్వగ్రామం నుండి మండల్ ఆఫీస్ కు ఆటోలో ప్రయాణిస్తుండగా మర్చిపోవడం (పోయినవి) జరిగింది.ఇట్టి భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్కులు ఎవరికైనా దొరికిన/కనబడిన సెల్ నంబర్ **9392 399313, 8978121813** నంబర్లకు సమాచారం ఇవ్వగలరు.


# ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



గోదుమగూడ వాగును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ , మేజర్‌న్యూస్ (ఆగస్టు 14):** లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలంలో గోధుమ గూడ గ్రామాన్ని పరిశీలించి మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త గా ఉండాలని, అత్యవసర మైతే తప్ప బైటకు రాకూడదని, చెరువులు, కాలువ ల దగ్గర కు గ్రామస్తులు చేపలు పట్టడానికి వెళ్ళరాదని, ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. రైల్వే బ్రిడ్జి దగ్గర నీటి ప్రవాహం తగ్గే వరకు వాహనాల రాకపోకలను నిలిపి వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వాతావరణ శాఖ జిల్లాను రెడ్ అలర్ట్‌గా నిర్ణహించినందున ప్రజలు అందరు అత్యంత జాగ్రత్త గా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎంపిడిఓ వినయ్ కుమార్, ఎంపిఓ దయానంద్, తదితరులు ఉన్నారు.


## పట్టా పాసుబుక్కు పోయినది

వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం మిట్ట కంకల్ గ్రామానికి చెందిన మొర్రి పెద్ద రామచంద్రయ్య తండ్రి అంతయ్య కు చెందిన భూమి సర్వే నంబర్ 59 లో 2.08 ఎకరాలు, సర్వే నంబర్ 49 లో 0.11 ఎకరాలు, సర్వే నంబర్ 68 లో 0.17 ఎకరాలు, సర్వే నంబర్ 67లో 2.25 ఎకరాలు, మొత్తం 5.11 ఎకరాల భూమికి సంబంధించిన ధరణి ఒరిజినల్ పట్టా పాస్ బుక్కులు తన స్వగ్రామం నుండి మండల్ ఆఫీస్ ఆటోలో ప్రయాణిస్తుండగా మర్చిపోవడం (పోయినవి) జరిగింది.

ఇట్టి భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్కులు ఎవరికైనా దొరికిన / కనబడిన నంబర్లకు సమాచారం ఇవ్వగలరు.

**సెల్ : 9392 399313, 8978121813**

# మైసిగండి మైసమ్మ దేవతకు ఘనంగా బోనాలు

▶▶ ఉత్సవాలకు హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మా, సి.ఐ గంగాధర్, ఎస్.ఐ వరప్రసాద్, చంద్రశేఖర్, ఎంపిడిఓ సుజాత ▶▶ టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే







కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత బోనాల ఉత్సవాన్ని గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతియేటా వైభవంగా నిర్వహించే బోనాల ఉత్సవాలలో భాగంగా టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మా, సి.ఐ గంగాధర్, ఎస్.ఐ వరప్రసాద్, ఎంపిడిఓ సుజాత నాయక్, పలువురు పాత్రికేయులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మైసమ్మ దేవతను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దర్శించుకొని టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, భక్తులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో నైవేద్యాన్ని తీసుకొని బ్యాండు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, మహిళల పూనకాల మధ్య ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ , ఆయన కుటుంబీకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, అధికారులు, పాత్రికేయులను తలపాగ, శాలువాలతో సత్కరించి ఉత్సవాలకు హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, వివిధ గ్రామాల నాయకులతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల పాత్రికేయులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడి బాలలీలను ప్రతిబింబించే... నృత్యాలు పాటలు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 14):లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, జిల్లెలగూడ బ్రాంచ్ లో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలను భక్తి, ఆనందాల మధ్య ఘనంగా నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడ లార్డ్స్ గ్రూప్ ఆఫ్ పాఠశాల ప్రాంగణం పూలతో, రంగవల్లులతో అలంకరించబడి పండుగ వాతావరణాన్ని సృష్టించి, విద్యార్థులు సంస్కృతి సంప్రదాయ వేషధారణలో పాల్గొని, శ్రీకృష్ణుడి బాలలీలను ప్రతిబింబించే నృత్యాలు, పాటలు, నాటికలు ప్రదర్శించారు. ముఖ్యంగా చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికల వేషాలలో అందరినీ ఆకట్టుకున్నారు. దహి హాండీ, రాసలీల వంటి సాంప్రదాయ ఆటలు, కార్యక్రమాలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయనీ పలువురు అతిథులు అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి సిద్దాల బీరప్ప మాట్లాడుతూ... శ్రీకృష్ణుడి జీవితం, ధర్మం, ప్రేమ, భక్తి ప్రాముఖ్యతను చిన్నారులకు చక్కగా వివరించి,విద్యార్థులు ఈ విలువలను ఆచరించాలని ప్రేరేపించారు. పాఠశాల వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు.. ఈ ఉత్సవం వెనుక ఉన్న ఆధ్యాత్మిక సందేశాన్ని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ బి.సతీష్ కుమార్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై, ఈ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు14): మహాబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి గురువారం కొందుర్గు మండల కేంద్రంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన పి సత్యనారాయణకు, మండల కేంద్రానికి చెందిన కె మంజులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అలాగే జిల్లేడ్–చౌదరిగూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన అజహార్‌కు 2లక్షల ఎల్‌వోసిని అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎ శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, బి రవీందర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, రెడ్డి నర్సింలు, గోపాల్ నాయక్, మాణయ్య, గౌస్, దర్గా రాంచంద్రయ్య, నర్సింలు గౌడ్, కృష్ణయ్య, సత్యం, ప్రవీణ్, కృష్ణ, నగేష్, చౌడాపురం ప్రభాకర్, డి రాజు, చంద్రశేఖర్, శంకర్, కోటకృష్ణ, లింగం, సంతోష్ నాయక్, హన్మంత్, సత్యం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందిస్తాం

▶▶ సింగిల్ విండో డైరెక్టర్, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్ ▶▶ సహకార సంఘాలు మరో 6 నెలలు పొడగించడంతో హర్షం

కందుకూరు,మేజర్‌న్యూస్ ( ఆగస్టు 14) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని సింగిల్ విండో డైరెక్టర్, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేస్తూ సహకార సంఘాలకు మరో 6 నెలలు పొడగించడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పత్రిక ప్రకటనలో వెల్లడించారు. కందుకూరు వ్యవసాయ సహకార సంఘంలో డైరెక్టర్‌గా నాపై నమ్మకంతో రైతులు ఎన్నుకున్నారని, ఐదున్నర సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా డీసీసీ బ్యాంక్ డైరెక్టర్‌గా సేవలు అందించానని ఆనంద్ తెలిపారు. సొసైటి అభివృద్ధికి మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా రైతులకు, స్థానికి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, సొసైటి చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘాలకు మరో 6 నెలలు పొడగించడంతో తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

★రైతు సోదరులకు, ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పొట్టి ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో మహానుబావుల, ఎందరో వీరుల త్యాగ ఫలం ద్వారా స్వాతంత్ర్యం సిద్దించిదని ఆయన పేర్కొన్నారు.



# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ద వహించి అందరికీ ఆదర్శంగా ఉండాలి :ఏపిఎం రామస్వామి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14) : విద్యార్థు చదువుపై ప్రత్యేక శ్రద్ద వహించి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని తలకొండపల్లి ఏపిఎం రామస్వామి అన్నారు. మండల పరిదిలోని గట్టిప్పలపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాధానోపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేవారు. ఈ సందర్బంగా ఏపిఎం రామస్వామి మాట్లాడుతూ విధ్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ద వహిస్తూ క్రమశిక్షణతో మెలుగుతూ రాబోయే విధ్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, చదువుతోనే మనం అనుకున్న శిఖరాలను అదిరోహిస్తు ముందుకు సాగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సీసీ సత్యనారాయణ, గట్టిప్పలపల్లి మమిళా అద్యాక్షురాలు త్కలపల్లి రమాదేవి, కోట్ల ప్రేమలత, పోలే నర్సింహ్మా, యాదయ్య, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా బోనాల పండుగ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 14): మండలంలోని కందుకూరు, కొత్తగూడ లో అమ్మవారి భోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుతో అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.కొత్తగూడలో కట్టమైసమ్మ భోనాలతో భక్తులు బయలుదేరి వెళ్లి అమ్మవారికి భోనాలు నైవేద్యం సమర్పించారు. వేడుకలలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బూట్లు, టైలు, బెల్టులను అందజేసిన దాత



కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు14): మండల పరిధిలోని వెంకిర్యాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాత కోలుముల రవీందర్ బూట్లు, టైలు, బెల్టులను గురువారం అందజేశారు. ఈ సందర్బంగా దాత రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన వంతు సహాయంగా బూట్లు, టైలు, బెల్టులను అందజేయడం జరిగిందని, విద్యార్థులు ఇష్టపడి చదువాలని కోరారు. దాతను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు లింగం గౌడ్, చెక్కల గోవింద్, లింగమయ్య గౌడ్, సి చందు, సి రమేష్, సుధాకర్, శివ, వెంకటేష్, నర్సింలు, వేణు, రఘు, దేవేందర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన డ్రైవర్‌గా పనిచేసే ఆమంచ కృష్ణయ్య (54) అనే వ్యక్తి గురువారం అదే గ్రామానికి రామానుజచారి వద్ద వరినాటుకు అవసరమైన కరివెట ట్రాక్టర్‌తో దున్నడానికి వెళ్ళి ఒక మడి నుండి మరో మడిలోకి దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కృష్ణయ్య జారి కరివెటలో పడగా అతని తలపై నుండి ట్రాక్టర్ వెళ్ళడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు సి.ఐ గంగాధర్ తెలిపారు. ఈ మేరకు ఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతుడి అల్లుడు చెనమోని రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు. మృతుడు కృష్ణయ్యకు భార్య , ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు ఆయన వివరించారు.

# ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు..

- పొంగిపొర్లుతున్న వాగులు.. వంకలు
- పొంగిపొర్లుతున్న జుంటుపల్లి ప్రాజెక్ట్ యాలాల శివసాగర్, కాగ్నానది ఉగ్రరూపం
- పటేల్ చింతతాండ నాగారం, రుద్రారం నిలిచిన రాకపోకలు
- కోకట్ వాగును సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ
- నారాయణ రెడ్డి,తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్
- నీట మునిగిన పంటలు నష్టపోతే పరిహారంపై దృష్టి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


కోకట్ వాగును సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి,తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

**యాలాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని జుంటుపల్లి ప్రాజెక్ట్ ఉప్పొంగిపోతోంది.ఆయకట్టు కింద ఉన్న వరిపంట పోలాల్లోకి వరద చేరడంతో పంటలు నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వనాథ్ పూర్ బ్రిడ్జి పై నుంచి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.కోకట్, కాగ్నానది ఉగ్రరూపంగా ప్రవహిస్తుంది. యాలాల మండలంలో ఉన్న పలు వాగులు,వంకలు ఉప్పొంగుతున్నాయి. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు కురుస్తున్న భారీ వర్షానికి తాండూరు కాగ్నా నది ఉగ్రరూపం దాల్చింది.వివిధ గ్రామలలో పత్తి,కంది, పెసరు, వరి పంటలన్నీ నీటిలో మునిగాయి.జుంటుపల్లి, ప్రాజెక్టు,యాలాల శివసాగర్ కోకట్ వాగును భారీ వర్షాల నేపథ్యంలో గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తాండూరు డీఎస్పీ బాలకృష్ణా రెడ్డితో కలసి సందర్శించారు.వాగుల వద్ద పోలీస్ బందోబస్తు తాండూరు రూరల్ సిఐ నగేష్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యాలాల ఎస్ఐ విఠల్, ఎమ్మార్వో వెంకటస్వామి భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు,నదుల పరిసర ప్రాంతాలు,గ్రామాలను సందర్శించారు. విశ్వనాథ్ పూర్,కాగ్న నది లోతట్టు వాగులు వంకలు పొంగి పొర్లడంతో మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి.అంతేకాకుండా జుంటుపల్లి ప్రాజెక్టు సమీపంలో పగిడిపల్లి గ్రామనికి చెందిన రైతులు కొండి మల్లప్ప 6ఎకరాల వరిపంట పొలాల్లోకి ప్రాజెక్టు నీరు రావడంతో పంట నీట మునిగాయి.రైతులు పంట నీట మునిగిన రైతులు ఆందోళన చెందుతున్నారు.భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో ఈ వివిధ ప్రాంతాలలో రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్, కరెంటు పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఉప్పొంగుతున్న జుంటుపల్లి ప్రాజెక్టు


కోతకు గురైన వరి పొలాలు


నీట మునిగిన పంట పొలాలు

## భారీ వర్షాల నేపత్యంలో అన్నీ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

- అధికారులందరు హెడ్ క్వాటర్ మెంటైన్ చేయాలి
- సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ వెల్లడి



**తాండూరు, మేజర్న్యూస్ (ఆగస్టు14):** ప్రస్తుతం ఏడాతేరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా ప్రజల రక్షణ నిమిత్తము అన్నీ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తం గా ఉండాలి అని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం జిల్లాను రెడ్ అలెర్ట్ గా ప్రకటించింది అని, అందుకు గాను ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది హెడ్ క్వాటర్స్ మెంటైన్ చేయాలి అని ఆయన పేర్కొన్నారు. తాండూరు డివిజన్ లోని కమిషణర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీమ్ లకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్స్, సిబ్బందిని అప్రమత్తంగా పెట్టుకోవాలి అని అన్నారు. తప్పనిసరిగా కంట్రోల్ రూమ్స్ను ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్, ఇరిగేషన్, శాఖ లను సమన్వయము చేసుకొని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి అని పేర్కొన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందలు రోఫ్ తో రెడీగా ఉండాలి ఉంటారు అని, ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయ ము చేసుకుంటాం అని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు కూడా అత్యవసరం అనుకుంటే తప్ప ఇళ్ల నుండి బయటకు రాకుండా ఉండాలి అని చెప్పారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి.. ఈ నెంబర్ 9110768664ను అందుబాటులో పెట్టినట్లు పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ ఇరవై నాలుగు గంటలు పని చేస్తుంది అని పేర్కొన్నారు.

## విదేశీ మొక్కల పట్ల ప్రజలకు అవగాహన అవసరం...

ఈకో వ్యవస్థాపకులు మెట్టు సాయి సంపత్




**బషీరాబాద్ లిమేజర్ న్యూస్ (ఆగస్టు 14):** తెలంగాణ ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ స్టేషన్లో విదేశీ కలుపు మొక్కలపై ఈకో ఫోన్ సొసైటీ వ్యవస్థాపకులు మెట్టు సాయి సంపత్, తాసిల్దార్ షాహిదా బేగం తో కలిసి అవగాహన - నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించారు. విదేశీ కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో భాగంగా వయ్యారి భామ, సీస కమ్మరి, బూడిద అళం, పూ అళం, గుర్రెపుడెక్క మరియు కంప చెట్టు జీవవైవిధ్యానికి, వ్యవసాయానికి, ఆరోగ్యానికి ముప్పు కలిగించే ప్రమాదకరమైన విదేశీ మొక్కలను గుర్తించి తొలగించారు. ఈ కార్యక్రమం ద్వారా ఈ మొక్కలు కలిగించే పర్యావరణ, ఆర్థిక నష్టాలను ప్రజలకు వివరించి, వాటి వ్యాప్తిని అరికట్టేందుకు సామూహిక చొరవ ఎంతో అవసరం అని ఎకో ఫాన్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈకో ఫాన్ సొసైటీ వ్యవస్థాపకులు మెట్టు సాయి సంపత్ మాట్లాడుతూ..., విదేశీ కలుపు మొక్కలు వ్యవసాయం, జీవ వైవిధ్యం, పశు ఆరోగ్యం, గ్రామీణ జీవనోపాధులపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని, ఈ సమస్యను నియంత్రించడానికి ప్రభుత్వం మరియు ప్రజల మధ్య సమన్వయం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త తలారి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షాహిదా బేగం, ఎంపీడీవో తిరుమల స్వామి ఎస్ నుమాన్ అలీ, సమన్వయకర్త తలారి విక్రమ్, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు తగ్గే వరకు అధికారులు అందుబాలుల్లో ఉంటు జాగ్రతలు తీసుకోవాలి

- వంతెనల వద్ద నీరు ఉప్పొంగితే సమాచారం ఇవ్వాలి
- కలెక్టర్ ప్రతీక్జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి


పెద్దేముల్ మండల ఇందూరు వద్ద ప్రమాదంగా ఉన్న వంతెనను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్జైన్తో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 14)ః** వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అందుబాటుల్లో ఉంటు అన్ని జాగ్రతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల తాండూరు - జహిరాబాద్ ప్రధాన రహదారిపై ప్రమాదంగా ఉన్న ఇందూరు వంతెనను జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్తో పాటు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిలు పరిశీలించారు. వంతెన నిర్మాణం పనులు సక్రమంగా లేక వర్షాలు కురిసిన సమయంలో వరుద నీరు వంతెనకు తగిలి నీరు ఇండ్లలోకి వస్తుందని, దీంతో సుమారు పదేళ్ల నుండి ఇబ్బందులు పడుతున్న ఏ ప్రభుత్వం తమ సమస్యలు తీర్చడం లేదని ఇందూరు వాసులు జిల్లా కలెక్టర్కు మోర పెట్టడంతో వెంటనే స్పందించిన కలెక్టర్ టెక్నికల్ సర్వే చేయించి న్యాయం జరిగేల చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. గత 20 రోజుల క్రితం భారీ వర్షాలకు ఇండ్లలోకి నీరు చేరి నిత్యవసర వస్తువులతో పాటు సామాగ్రి తడిసి పాడైందని ఇందూరు వాసులు తెలియచేశారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు చెరువులకు, కుంటలకు ఏ మైన గండ్లు పడ్డాయా ... రోడ్లు ఏ మైన కొట్టుకపోయాయ ... ఏ మైన తీవ్ర పంట నష్టం ఏమైన జరిగిందా అని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్సింగ్లకు కలెక్టర్ అడిగి తెలసుకున్నారు. వర్షాలకు ఏ మైన ప్రమాదం ఉంటే వెంటనే సమాచా రం ఇవ్వాలని ఆదేశించారు. వర్షాలు పూర్తి అయ్యో వరకు అన్ని శాఖల అధికారులు ప్రజలకు గ్రామాలల్లో అందుబాటుల్లో ఉండాలన్నారు. సమాచారం లేకుండా ఎవరు ఏటు వెళ్ల రాదని సూచించారు. మళ్లీ మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు. ముఖ్యంగా వాగులు, వంతెనలు నీరు పారే వద్ద ప్రజలు, రైతులు అక్కడికి వెళ్లకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులు తగు జాగ్రతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్తో పాటు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మండల అధికారులకు సూచించారు.వారితో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

### – బిజేపి మండలాధ్యక్షులు లక్ష్మీకాంత్‌రెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు14): ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని బిజేపి మండలాధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని బిజేపి కార్యాలయంలో మాట్లాడారు. కొలువు ఒకచోట, పని మరో చోట అన్నట్టుగా ఉపాధ్యాయుల తీరు మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు విద్యను భోదించాల్సిన ఉపాధ్యాయులు తమకు అనుకూలమైన చోటుకు డిప్యూటేషన్‌పై వెళ్లడం వల్ల నిరుపేద విద్యార్థులకు విద్య దూరమౌతుందని, కొందుర్గు మండల పరిధిలోని చెర్కుపల్లి, ఆగిర్యాల, ఉమ్మెంత్యాల, లక్ష్మీదేవునిపల్లి గ్రామాల్లోని పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో, ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెర్కుపల్లి దళితవాడ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 46 మంది విద్యార్థులు దళిత విద్యార్థులేనని, ఉన్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో, ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు జి శివారెడ్డి ఒక్కరు మాత్రమే పాఠశాలలో మిగిలారని, రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడికి కాలు విరిగిందని, ఆయన ఆరోగ్య రీత్యా ఇబ్బందులు ఎదురవుతున్నా, విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రతి నిత్యం పాఠశాలకు వచ్చి, విద్యాభోదన చేస్తున్నారని, ఇటువంటి సమయంలో పాఠశాలలో ఉన్న మరో ఉపాధ్యాయురాలికి డిప్యూటేషన్ ఇవ్వడం ఆ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు అన్యాయం చేయడమేనని అన్నారు. కొందుర్గు మండలం నుంచి డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి ఆయా పాఠశాలలకు రప్పించాలని, లేకపోతే ఆయా పాఠశాలల విద్యార్థుల చేత జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా, విద్యా వ్యవస్థపై నియంత్రణ లేకుండా, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, పేద విద్యార్థులకు అన్యాయం జరిగితే బిజేపి చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు.

## చౌదరిగూడెం మండలంలో భారీ వర్షానికి పొంగిపొర్లుతున్నా వాగులు

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు:14): బుదవారం నాడు రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని గుజ్జుం పల్లి ఊర చెరువు, రావిర్యల ఏడూ చెరువు, వీరన్న పెట్ చెరువు లు గత నెలరోజులుగా అలుగులు పారుతున్న అయి. బుదవారం నాడు రాత్రి కురిసిన కుండపోత వర్షం తో రవీర్యలా వాగు ఉధృతంగా ప్రవ ఇస్తు న్నాయి. స్థానిక ఎస్ ఐ. విజయ్ స్పందించి ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ బృందంతో వెళ్లి రావిర్యాల వాగు గుండా ఎవరు వెళ్లకూడదని ఆయన అవగాహన చేశారు. అనంతరం అటు వైపు కంప వేస్తున్న దృశ్యం ఇటు వైపు కంప వేస్తున్న దృశ్యం. ఈ రోజు గురువారం నాడు చౌదరి గూడెం లో సంత కు వచ్చే అవకాశం ఉందని ముందు జాగ్రత్తగా కంప వేయడం జరిగిందని ఎస్ ఐ విజయ్ తెలిపారు. దాదాపు అవాగు ను రావిర్యల, కాసులాబద్, ఎదిర , ముష్టి పల్లి తదితర గ్రామాల్లో నుండి ప్రజలు అధికసంఖ్యలో సంతకు వస్తారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక ఎమ్మెల్యే శంకర్ చొరవ తీసుకుని ఈ వాగు పై బ్రిడ్జి



నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని ఆయ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఏదిఏమైనా స్థానిక ఎస్ ఐ. విజయ్, పోలీస్ బృందంతో వెళ్లి అక్కడ నుండి వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తున్నా దుకు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలకు పోచమ్మ ఆలయం ముస్తాబు

▶▶ నేటి నుండి ఈనెల 17వరకు అమ్మవారి ఉత్సవాలు ▶▶ భక్తులంతా తరలివచ్చి పోచమ్మ దేవత అనుగ్రహానికి పాత్రులు కావాలి : కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్‌కుమార్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): మాడ్గుల మండలం కలకొండ గ్రామంలో నూత నంగా నిర్మిత మైన పోచమ్మ దేవాల యం విగ్రహ ప్రతిష్టా పణోత్సవాలకు ముస్తా బైంది. ఈనెల 15 నుండి 17వరకు మూడురోజుల పాటు కొనసాగే ఉత్సవాలలో భాగంగా ఈనెల 15న ఉదయం 9–30 గంటలకు గ్రామ ప్రదక్షణ, మహాగణపతి పూజ, పుణ్యహవా చనము, అఖండ దీపారాధన, పంచగవ్యప్రాశన, ఆచార్య ఋత్వికరణము దీక్షాధారణ, రక్షాబంధనము, యాగశాల ప్రవేశము, మండప దేవత ఆవాహనము, అంకురారోహణం, సాయంత్రం 6గంటలకు మండప దేవతా పూజలు, వాస్తుహోమం, పర్యగ్నికరణము, మంత్రపుష్పము కార్యక్రమాలు ఉంటాయని మాజీ సర్పంచ్ గొర్రె పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఈనెల 16న ఉదయం 9గంటలకు మండపదేవతా పూజలు, జపములు, పోచమ్మ దేవత ఊరేగింపు, జలాధివాసము, మంత్రపుష్పము తీర్థప్రసాద, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలతో పాటు సాయంత్రం 6గంటలకు మండప దేవతాపూజలు,



అదివాస హోమాలు, ధాన్యాధివాసము, పుష్పాదివాసము, శయ్యాధివాసము, వస్త్రాదివాసం, మంత్రపుష్పము తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన వివరించారు. అదేవిధంగా ఉత్సవాల ముగింపులో భాగంగా ఈనెల 17న ఉదయం 7–11 గంటలకు పోచమ్మ దేవత యంత్రప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని మాజీ సర్పంచ్ వివరించారు. ఆయా తేదిలలో నిర్వహించే పోచమ్మ దేవత విత్రహప్రతిష్టాపణోత్సవాలకు గ్రామస్థులు, భక్తులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలి : మాజీ సర్పంచ్ బుడ్డోళ్ల నరేందర్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని మాజీ సర్పంచ్ బుడ్డోళ్ల నరేందర్ గౌడ్ కోరుకున్నారు.గురువారం మండలంలోని కటికపల్లిలో శ్రావణమాసం పురస్కరించుకుని భోనాల పండగను వైభవంగా నిర్వహించారు. డప్పుచప్పుల్లు, శివసత్తుల పూనకాలు, ఆటపాటలతో భక్తులు భోనాలతో అమ్మవారి దేవాలయంకు వెళ్లి భోనం నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు నూకం నరేష్ ముదిరాజ్, బాలకృష్ణ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.



## శంషాబాద్ మండలం ఈసీ వాగు ఉగ్రరూపం





శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14) : రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు శంషాబాద్ వ్యాప్తంగా నిండుకుండలా చెరువులు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. శంషాబాద్, కోత్తూరు మండలంలో అన్ని చెరువులు నిండి అలుగులు పారుతూ హిమాయత్ సాగర్ లోకి చేరుతుంది వరద నీరు. మండలంరోని పాలమాకుల, తొండుపల్లి, కొల్లపల్లి, గూడూరు రామయ్య చెరువు పిల్లోనిగుడా, నానాజీపూర్, కాచారం అలుగులు పారుతుండడంతో హిమాయత్ సాగర్ కు పోటెత్తిన వరద శంషాబాద్ లో ఈసీ ఉగ్రరూపం దాల్చి వాగు వంతెనకు అనుకుని పారుతు ప్వేంరవహిస్తోంది. ఈ వర్షం మరో 24 గంటల పాటు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన నేపథ్యంలో భారీగా వరద వచ్చే అవకాశం వుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. సూల్తాన్‌పల్లి, కెపి దొడ్డి వద్ద అమ్దాపూర్ గ్రామాల్లో ఈసీ వాగు పారడంతో కెపిదొడ్డి వద్ద ఇల్లాలోకి వరద వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు సహాయక చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు.

## బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా దండు శ్రీనివాస్‌గౌడ్

▶▶ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించిన బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గౌని మల్లేష్‌గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యాయాదవ్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్ నాగర్‌కర్నూల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా నియమితులైనట్లు బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గౌని మల్లేష్‌గౌడ్ తెలిపారు.బిజెపి రాష్ట్ర నేత, జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారితో కలిసి గ్రామస్థాయిలో సామాన్య కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదిగి మూడు దశాబ్ధాలుగా బిజెపి బలోపేతానికి దండు శ్రీనివాస్‌గౌడ్ ఎనలేని కృషిచేశారని, ఆయన కృషికి గుర్తింపుగా నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీలో దండు శ్రీనివాస్‌గౌడ్‌కు సముచిత స్థానం దక్కడం ఆనందంగా వుందని మల్లేష్‌గౌడ్ వివరించారు. అదేవిధంగా దండు శ్రీనివాస్‌గౌడ్ నాగర్‌కర్నూల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యాయాదవ్, మాజీ మండల ఉపాధ్యక్షులు కాస పర్వతాలు కురుమతో పాటు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ దండు శ్రీనివాస్‌గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాస్‌గౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి బిజెపి బలోపేతానికి, ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. తన నియామాకానికి సహకరించిన జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షులు నరేందర్‌గౌడ్, జిల్లా, మండల నాయకులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## నేటి పోటీ ప్రపంచంలో స్వయం ఉపాధిలో యువత ముందుండా

### - నియోజక వర్గ యువనాయకులు మురళీ కృష్ణ యాదవ్

జిల్లేడు– చౌదరి గూడెం మేజర్ న్యూస్:( ఆగస్టు:14): చౌదరి గూడెం లో గురువారం నాడు ఏ వి ఎం ఆన్లైన్ కేంద్రాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వై మురళి కృష్ణ యాదవ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి లో యువత రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆయన యువతకు పిల్పునిచ్చారు. రవీర్యాల గ్రామానికి చెందిన రవి నూతనంగా ఏర్పాటుచేసిన ఏ వి ఎం ఆన్లైన్. కేంద్రాన్ని ఏర్పాటు చేసిన తరువాత గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించా లని మురళి కృష్ణ యాదవ్ సూచించారు. మొదట ప్రాధాన్యత వికలాంగులకు, వృద్దులకు, విద్యార్థులకు ఆన్లైన్ సేవలు అందించా లని ఆయన తెలిపారు. రైతన్నలకు కూడా సేవలను ఎప్పటికప్పుడు అవసరమైన సేవలను అందించా లని మురళి కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎం పి టి సి రాములు, మండల యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్, మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు, మండల ఉపాధ్యక్షుడు బంగారు రామచంద్రయ్య, నాయకులు బంగారు రాములు, నీల నర్సింహులు గుప్త, జహంగీర్, అజ్మ రి, అక్రమ్, హన్మంతు రెడ్డి, గోపాల్, జబ్బార్, మణయ్య, ఇస్మాయిల్, పాండు, రాములు, వర్కల శివరాజ్, గొల్ల శ్రీను, వినోద్, శేకర్, రాంచరణ్, శేఖర్, అసిఫ్,తదితరులు పాల్గొన్నారు.

# అవసరం ఉంటేనే బయటికి రండి...

● ఈ నెల 17 వరకు జిల్లా రెడ్ అలెర్ట్ జోన్ లో ఉంది ● ఎవరు ఆందోళన చెందవద్దు ● భూకంపం వల్ల ఎలాంటి నష్టం జరగలేదు ● భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తం గా ఉండాలి ● వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...





విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్. ఎస్పీ నారాయణ రెడ్డి.

**పరిగి, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):**
వికారాబాద్ జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున అవసరం ఉంటే తప్ప బయటకి రావద్దని ఈనెల 17వ తేదీ వరకు జిల్లాకు రెడ్ అలెర్ట్ ఉందని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. పరిగి మండలం బసిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం తెల్లవారు జామున భూప్రక్రంపణ వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... భూ ప్రక్రంపణలో ఇండ్ల పగుళ్లు జరిగితే గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షపాతం నమోదు ఎక్కువ ఉండటం వల్లనే జిల్లాలో పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా పర్యాటక ప్రాంతాల్లో బోటింగ్, ట్రెక్కింగ్‌లు నిలిపివేయడం జరిగిందని పర్యాటకులు ఎవరు



బసిరెడ్డి పల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

రాకూడదని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... భారీ వర్షాల కారణంగా ఎవ్వరైనా వరదలో చికుకున్నా వెంటనే డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాల్లో ఇప్పటికీ 13 చోట్ల వాగులు పొందిపోర్లినట్లు సమాచారం ఉందన్నారు. పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉందని ఎవరికి అపాయం కలగకుండా కాపాడటానికి సిద్ధంగా టీమ్ రెడీగా ఉంచినట్లు పేర్కొనారు. అవసర మేరకు మాత్రమే బయటికి రావాలని సూచించారు. అనంతరం వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న పరిగి వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ వెంకటేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పరిగి నస్కల్ వాగు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి



## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):**
మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందని తెలిపారు. పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, మహిళ సంఘాలకి లోన్, బీమా, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించినట్లు పేర్కొన్నారు. కిషోర బాలికలు, వృద్ధ మహిళలతో నూతనంగా సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, కరుణాకర్ రెడ్డి, ఐకేపీ సిసి వెంకటయ్య, బుక్ కీపర్ లతీఫా, వెంకటేశ్వరి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఉమ్మడి చౌడాపూర్,కుల్కచర్ల మండల ఎస్ఐ రమేష్

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఆగష్టు 14):**
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి కుల్కచర్ల,చౌడాపూర్ మండలాల ఎస్ఐ రమేష్ సూచించారు.భారీ వర్షాల దృష్ట్యా చెరువులు,కుంటలు నిండి అలుగులు భారీగా పారుతున్నాయి కాబట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తెలుపాలని ప్రజలకు సూచించారు.కాబట్టి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలుగుల పరివాహక ప్రాంతాల్లో కాలువలు,చెరువుల ప్రాంతాల్లో పశువులను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు.కూలీ పోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండి,ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు.ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళ వద్దని,చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండ వద్దు అని విద్యుత్ స్థంభాలు,ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని,ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు,వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు.అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలని ఎస్ఐ రమేష్ సూచించారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది.కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరని పేర్కొన్నారు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని,



కావున జాగ్రత్తగా,నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని ఎస్ఐ తెలిపారు. వర్షాలకు కల్వర్టు,చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని తెలిపారు.చెరువుల అలుగుల,నీరు ప్రవహిత ప్రదేశాలలో గ్రామ ప్రజలు,పిల్లలు,యువకులు చెరువుల దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. అత్యవసర సమయంలో ప్రజలు 100 నెంబర్ కి డయల్ చేసి సమాచారం ఇవ్వలని ఎస్ఐ రమేష్ మండల ప్రజలకు సూచించారు.

వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా

# ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ధారూర్,మేజర్ న్యూస్ (ఆగస్టు 14):**
జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున నీటి ప్రాజెక్టులు,వాగులు వంతెనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.జిల్లాలో భారీగా కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి జిల్లాలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా నాగసముందర్ వద్ద కోట్ పల్లి ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కలెక్టర్‌తో పాటు రెవెన్యూ,ఇరిగేషన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎంపీడీవో రామకృష్ణ నాయక్



వర్షానికి కూలిన ఇల్లును పరిశీలిస్తున్న ఎంపీడీవో

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):**అధిక వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో నీట మునిగిన పలు గ్రామాలను చెరువులను, కూలిన ఇండ్లను స్థానిక అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలతో ఏదైనా అత్యవసరం ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన..

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పూడూర్ మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** గ్రామ దేవతల అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్న బంద తండా గ్రామంలో నూతన అభయాంజనేయ స్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.హనుమాన్ ఆలయ నిర్మాణానికి హైదరాబాద్కు చెందిన మదన్ లాల్ తన పట్ట పొలంలో నుండి రెండు గంటల భూమిని ఆలయనికి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ అజారుద్దీన్,మాజీ సొసైటీ చైర్మన్ డైరెక్టర్ నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, పుడుగుర్తి మాజీ సర్పంచ్ గోపాల్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్,సతీష్ పంతులు,రాజు,శేఖర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా మేడ్చల్‌లో కంట్రోల్ రూమ్, పాఠశాలలకు సెలవు



● వర్షాల నేపథ్యంలో శాఖలన్నీ అప్రమత్తం మంత్రి ఆదేశాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (ఆగస్టు 14):** రాబోయే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గురువారం సచివాలయం నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో కలిసి వర్షాల పరిస్థితిని సమీక్షించారు.

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిస్థితి గూర్చి...**

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ, బుధవారం నుండి జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని, ముందస్తు చర్యగా జిల్లా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల భద్రత కోసం గురువారం రోజు జిల్లాలో పాఠశాలలకు సెలవు ప్రకటించామని చెప్పారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మెడికల్, పోలీస్, మత్స్య వంటి అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా డిసిపి పద్మజా, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్న... కలెక్టర్, డీసీపీ

# ప్రవహిస్తున్న వాగుల దగ్గరకు వెళ్లరాదు..

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



కోట్‌పల్లి ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**ధారూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున నీటి ప్రాజెక్టులు, వాగులు వత్తెనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. జిల్లాలో భారీగా కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి జిల్లాలో పర్యవేక్షించారు. నాగసముందర్ వద్ద కోట్ పల్లి ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్‌తో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భారీ వర్షాల మూలంగా ఎలాంటి నష్టం జరుగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం....

● అధికారులు,సిబ్బంది హెడ్ క్వాటర్స్‌లో ఉండాలి ● పజలు కూడా అప్రమత్తంగా ఉండాలి● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



**తాండూరు, మేజర్ న్యూస్(ఆగస్టు 14):** ఏడాతేరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల మూలంగా ఎలాంటి నష్టం జరుగకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. అన్నీ శాఖల అధికారులను అప్రమత్తంగా పెట్టినట్లు తెలిపారు. భారీ వర్షాల నేపత్యంలో గురువారం నాడు తాండూరు నియోజకవర్గంలోని కొకట్ గ్రామం వద్ద కాగ్నా నది, పెద్దేముల్ మండలం ఇందూర్ గ్రామం దగ్గర బ్రిడ్జి తోపాటు వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి,తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,డిఎస్పి బాలకృష్ణ రెడ్డి,తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ..... వికారాబాద్ జిల్లాను రెడ్ అలర్ట్ గా ప్రకటించడం జరిగింది అని పేర్కొన్నారు. భారీ వర్షాల మూలంగా అనంతగిరి,కోట్ పల్లీ, పర్యాటక ప్రాంతాలలో బోటింగ్, ట్రెకింగ్,లు బ్రేక్ వేయడం జరిగింది అని పర్యాటకులు ఎవరు ఈ ప్రాంతాలకు రావద్దు అని పేర్కొన్నారు.పెద్ద పెద్ద భవనాల దగ్గర,చెట్ల దగ్గర పిడుగులు పడే ప్రమాదం ఉంది అని ప్రజలు దూరంగా ఉండాలి అని అన్నారు. వాగులు,వంతెనలా దగ్గర నీరు ఉప్పొంగితే అధికారులకు సమాచారం ఇవ్వాలి అని పేర్కొన్నారు.ఎలాంటి నష్టం జరుగకుండా అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ తోటి వారికి అండగా ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు....




**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు కృష్ణుడు, రాధల వేశాధారణతో భక్తిగీతాల, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను ఆశీర్వదించి ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరశథ్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లి చెరువు నీరు రోడ్డుపై రాకుండా అడ్డుకట్ట

● తొలగించిన మున్సిపల్ సిబ్బంది
● పరిశీలించిన బాలాపూర్ ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** జల్ పల్లి పెద్ద చెరువు నీరు ప్రమాదకరంగా మారింది. చెరువు నీరు పి7, కార్గో రోడ్డులో పారడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. చెరువు నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో లక్ష్మి గూడ ప్రాంతంలోని రోడ్లు జలమయమయ్యాయి. దీంతో అక్కడి ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయగా, జిహెచ్ఎంసి అధికారులు చెరువు నుండి రోడ్డుపై అలుగు పారుతున్న నీటి ప్రవాహానికి ఇసుక సంచులతో అడ్డుకట్ట వేశారు.విషయం తెలుసుకున్న జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, సిబ్బందిని పంపించి చెరువుకు అడ్డుకట్ట వేసిన ఇసుక సంచులను తొలగించారు.అనంతరం బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, ఇరిగేషన్ అధికారులు జనార్ధన్, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి అక్కడికి చేరుకొని, చెరువు నీటి పరిస్థితిని పరిశీలించారు. చెరువు నీరు రోడ్డుపై రాకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని స్థానికంగా ఉన్న ప్రజలకు హామీ ఇచ్చారు.జిహెచ్ఎంసి అధికారులు చెరువుపై ఏదైనా సమస్య ఉంటే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు. అంతేకానీ రోడ్డుపై అలుగు పారుతున్న నీటికి అడ్డుకట్ట వేయొద్దని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. జల్ పల్లి చెరువు నీరు రోడ్డుపై రాకుండా అడ్డుకట్ట వేస్తే, చెరువు కట్ట తెగి, సబితా ఇంద్రారెడ్డి కాలనీతో పాటు శ్రీరామ కాలనీ, చెరువుకు అనుసంధానమైన హుందాసాగర్ పరిసర ప్రాంతాలైన జిహెచ్ఎంసి పరిధి ప్రాంతాలు కూడా నీట మునిగే ప్రమాదం పొంచి ఉందని, ఈ విషయాన్ని జిహెచ్ఎంసి అధికారులు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# తృటిలో తప్పిన పెను ప్రమాదం

● మంచిరేవుల ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై పెద్ద బండరాయి పడింది ● గతంలో సూర్య దినపత్రికలో కథనాలు రాసినప్పటికీ పట్టించుకోని ఓఆర్ఆర్ అధికారులు



**గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 14)**

నర్సింగ్ కి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డులో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్డుకి ఆనుకొని ఉన్న కొండ పై నుండి పెద్ద బండరాయి సర్వీస్ రోడ్డు పై పడింది. అదృష్టవశాత్తు వాహనదారులు అప్రమత్తంగా ఉండడం వలన పెను ప్రమాదం తృటిలో తప్పింది. గతంలో ఈ బండరాయి వాహనదారులపై పడే ప్రమాదం ఉందని సూర్య దినపత్రికలో వార్తా కథనాలు రాసినప్పటికీ ఓ ఆర్ ఆర్ అథారిటీ అధికారులు. పట్టించుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కీసర ఔటర్-గుట్ట రహదారి 'మరణ మార్గం'

● డివైడర్, రోడ్డు విస్తరణ కోసం గ్రామస్తుల డిమాండ్

● ప్రాణాల కోసం కీసర మండల కేంద్రం ప్రజలు ఆందోళన

**కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,14):** కీసర ఔటర్ రింగ్ రోడ్ సర్కిల్ నుంచి కీసర గుట్ట ఆలయం వరకు వంద ఫీట్ల రహదారిని విస్తరించి, మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి, సెంటర్ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవలి కొన్ని నెలలుగా, ఈ మార్గంలో వారానికి రెండు-మూడు ప్రమాదాలు జరిగి, అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితి రహదారిని "మరణ రహదారి"గా మార్చింది.

**ప్రమాదాల కారణాలు:**
కీసర ప్రధాన చౌరస్తా ముందు-తర్వాత రహదారి పక్కన మద్యం షాపులు, హొటళ్లు,వాటి ప్రక్కనే రోడ్డు లో పాన్ షాపుల, ఫుట్‌పాత్ ఆక్రమణలు,మాంసం దుకాణాలు,జనారాల స్టార్‌లు, తోపుడు బండ్లు, పూల-కూరగాయల దుకాణాలు, చాట్ స్టాళ్లు, టీ కొట్టులు వాహన రవాణాకు అంతరాయం కలిగిస్తున్నాయి.ఆ షాపుల్లో కొనుగోలుకు వచ్చిన వాహనాలు ఎక్కడకి వస్తాయో అక్కడ రోడ్డు పైనే నిలిపివేయడం, ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి.

**భక్తుల, వాహన రవాణా భారాన్ని,ఇబ్బందులను గుర్తించాలి:**
ఈ రహదారి ప్రముఖ కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి,యాదాద్రి లక్ష్మి నృసింహ్మా స్వామి ఆలయాలకు ప్రతిరోజూ వందలాది భక్తులు వస్తారు. అదే విధంగా బొమ్మల రామారం, తుర్కపల్లి,రాజా పేట, మూడు చింతలపల్లి, షామీర్‌పేట, ఘట్కేసర్ మండలాల ప్రజలకు కూడా ఇది ప్రధాన రహదారి...



సన్నమైన రోడ్డు, డివైడర్ లేకపోవడం, పక్కన రోడ్డుకిరువైపుల దగ్గరగా ఫుట్ పాతుల కబ్జాల గందరగోళం వల్ల ప్రమాదాలు తప్పడం కష్టమే..!

**సంబంధిత శాఖలు, అధికారులు జోక్య:**
- రాచకొండ పోలీస్ కమిషనరేట్&ట్రాఫిక్ పోలీసులు
- ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత
- ఆర్టీవో అధికారులు - రోడ్డు భద్రతా ప్రమాణాల పరిశీలన
- ఆర్ & బీ అధికారులు - రోడ్డు విస్తరణ, డివైడర్ ఏర్పాటు
- మున్సిపల్ అధికారులు - ఫుట్‌పాత్ ఆక్రమణలు, అడ్డాలు తొలగించడం

**ప్రజల డిమాండ్:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఈ అన్ని శాఖలను సమన్వయం చేసుకుని తక్షణమే రోడ్డు విస్తరణ, డివైడర్ ఏర్పాటు, ఆక్రమణలు తొలగించడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఇది ప్రాణాలు కాపాడే మార్గం అవుతుందని స్థానిక ప్రజలు కలెక్టర్‌ను కోరుచున్నారు.

**ప్రయాణికులు, భక్తుల వేదన :**



**బండారి శ్రీనివాస్ రెడ్డి :** "ఎప్పుడు వెళ్ళినా గుండె ఉలిక్కిపడు తుంది. ఎదురుగా వస్తున్న వాహనం కొట్టకపోతే అదృష్టం అని భావిస్తాను. డివైడర్ పెడితే ప్రాణాలు కాపాడబడతాయి."



**తాళ్లపల్లి జ్యోతి పాండే :** "ప్రతి సోమవారం రోజూ కీసర గుట్ట ఆలయా నికి వారానికి ఒకసారి తప్ప క వస్తుంటా ను. ట్రాఫిక్, ప్రమాదాలు చూసి భయమేస్తుంది.ప్రతి సోమవారం రోడ్డు పైన కూరగాయల మార్కెట్,అలాగే ఫుట్‌పాత్ ఆక్రమణలు, బండ్లు తొలగిస్తే రహదారి సాఫీగా ఉంటుంది."



**చినింగని బల్ రాజ్:** "మద్యం షాపుల కారణంగా వాహనాలు రోడ్డుమీద నిలిపి, అక్కడే మద్యం తాగేవాళ్లు, కొనేవాళ్లు తిరుగుతున్నారు. ట్రాఫిక్ సమస్యకు ఒక్క ట్రాఫిక్ పోలీసు కూడా లేరు. కనీసం ఒక్కరు ఉండేలా ఏర్పాటు చేయాలి."

# ఆంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్థంబ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 12):** పెద్దేముల్ మండల పెద్దేముల్ తండాలో జరుగు ఆంజనేయ స్వామి విగ్రహ - ధ్వజస్థంబ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గోన్నారు. నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగు పూజల్లో, హోమంలో పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు. మారు మూల గ్రామంలో నూతనంగా దేవాలయాలు నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పెద్దేముల్ తండాల్లో పెద్దేముల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్ కుటుంబ సభ్యులు నూతనంగా దేవాలయం నిర్మాణంతో పాటు విగ్రహ - ధ్వజస్థంబ ప్రతిష్టాపన చేయడంతో ఆ కుటుంబ సభ్యులను ఆయన అభినందిచారు.ఈ కార్యక్రమం గురువారం, శుక్రవారంతో ముగుస్తుందని ధారాసింగ్ తెలియచేశారు. పెద్దేముల్‌తో పాటు బుద్దారం, నాగులపల్లి, మంబాపూర్, తాండూరు, కందనెల్లి, గాజీపూర్, మారేపల్లి, జనగాం, గోపాల్‌పూర్‌తో పాటు పలు మండలాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం విగ్రహప్రతిష్టాపనతో పాటు ధ్వస స్థవబ కార్యక్రమం ఉంటుందని కుటుంబ సభ్యులు తెలియచేశారు.రెండవ రోజు కూడ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోనాలని వారు తెలియచేశారు. ప్రభుత్వ చీఫ్ విఫ్‌తో పాటు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కరుణం పురుషోత్తరావు, మండల నాయకులు జితేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, డీవై. నర్సిములు, రవి శంకర్, మాజీ సర్పంచ్‌లు రవి కుమార్, బలరాం,మాజీ ఎంపీటీసీ సభ్యుడు విద్యాసాగర్, బోయిన నర్సిములు, నహీం బాబా, చంద్రశేఖర్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.వచ్చిన భక్తులకు ధారాసింగ్ శాలువాలతో సన్మానం చేశారు.



ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్‌రెడ్డికి సన్మానం చేస్తున్న దారాసింగ్ కుటుంబ సభ్యులు

# పాలేపల్లి వాగును పరిశీలించిన ఎస్ఐ వసంత్

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీగా కురిసిన వర్షం కారణంగాదోమమండల పరిధిలోని పాలేపల్లి వాగురోడ్ పై నుంచి ప్రమాద కరంగా ప్రవహిస్తున్న పరిస్థితిని దోమ ఎస్సై వసంత్ తో కలిసి సమీక్షిస్తున్నా దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమాలి విజయ్ కుమార్ రెడ్డి. ప్రజలు అప్రమత్తమై ఎప్పటికప్పుడు మండల వ్యాప్తంగా పరిస్థితులను తెలుసుకుంటూ అత్యవసరం అయితే తప్ప బయటికి రావద్దని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమములో మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్. జంగయ్య, కాంగ్రెస్ నాయకులు గౌస్ ,కృష్ణ, షబ్బీర్, శివ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## రిసెప్షన్ వేడుకల్లో నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14):** దోమ మండల పరిధిలోని గుండాల్ తండాకు చెందిన మాజీ సర్పంచ్ మనవడు దిర్సంపల్లి పాటిల్ ఫంక్షన్ హాల్లో జరిగిన రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనినూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్,పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతు కుమార్, గురు గౌడ్, మహమ్మద్ ఖాన్, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14):** దోమ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషి వల్ల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి ఇండ్ల ప్రొసీడింగ్ లబ్ధిదారులకు అందజేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చేన్న కిష్టయ్య. ఇ.మొగులయ్య గౌడ్,కే.మల్లయ్య, బోయిని అంజలయ్య, సందరం తిరుపతయ్య, డి.నర్సిములు, మీసాల శ్రీనివాస్, ఇ.అంజిలయ్య, కాంగ్రెస్ గ్రామ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## మైసమ్మగూడలో మల్లారెడ్డి యూనివర్సిటీ పట్టభద్రోత్సవం

● విద్య, సేవలతో సమాజాభివృద్ధి సాధించాలి

● ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




**మేడ్చల్,మేజర్‌న్యూస్(ఆగస్టు 14):** మేడ్చల్ నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలో, యూనివర్సిటీ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ సైన్స్ విభాగం ఆధ్వర్యం లో గురువారం జరిగిన గ్రాడ్యుయేషన్ డే-2025 కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులైన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన ఆయన "విద్యతో పాటు సేవా దృక్పథం కలిగి ఉంటేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది. వైద్య, ఆరోగ్య రంగంలో చదువుకున్న మీరు ప్రజల ఆరోగ్య సంరక్షణలో ముందుండాలి" అని దిశానిర్దేశం చేశారు. సమాజానికి అంకితభావంతో సేవ చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ మల్లారెడ్డి, డీన్, అధ్యాపక వర్గం, పట్టభద్రుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చి స్థానిక సంస్థలకు రావాలి

## – బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకరాచారి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14):అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను నేరవర్చాకే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నందిగామ మండల బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకరాచారి కోరారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ల పెంపు, రైతు భరోసా, రుణమాఫీ, పేదలకు ఇళ్లు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, మహిళలకు మహాలక్ష్మి పథకం వంటి ఎన్నో హామీలను గాలికొదిలి కాంగ్రెస్ సర్కార్ బిసి రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మరోమారు మభ్యపెట్టజూస్తున్నట్లు ఆయన విమర్శించారు. నందిగామ మండల కేంద్రంలో గురువారం ప్రభాకరాచారి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను, రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామిలను అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు అవుతున్నా ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదని, ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి ఇస్తామన్న 15వేల రూపాయల పంటల పెట్టుబడి సహాయం, రైతులందరికి 2లక్షల రూపాయల రుణమాఫీ, సన్నవడ్లకు 500 రూపాయల బోనస్, వికలాంగులకు 6వేల రూపాయల పింఛన్, వృద్ధులకు 4వేల రూపాయల పింఛన్, పేదలకు ఇళ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాల భరోసా, మహిళలకు ఇస్తామన్న 2,500 రూపాయల సాయంతో పాటు ఆడబిడ్డల పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం లాంటి అనేక హామిలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని ప్రభకరాచారి డిమాండ్ చేశారు.

# భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ









ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 14) పట్టణంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పెద్దమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు, బోనాలతో నృత్య ప్రదర్శన చేస్తూ, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లారు. అంతకుముందు స్థానిక శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట యాదవ సంఘం , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# వరదనీటి ఉధృతికి నర్సప్పగూడ – నందిగామల మధ్య రాకపోకలు బంద్

▶▶ నర్సప్పగూడ నుండి అంతిరెడ్డిగూడ మీదుగా రహదారిలో వంతెనపై వరదనీటి ఉధృతి ▶▶ రాకపోకలు నిలిపి వాహనదారులు చేగూర్ మీదుగా వెళ్ళాలని అధికారుల సూచనలు ▶▶ ప్రజాఇబ్బందుల పరిష్కారానికి ఎమ్మెల్యే వీర్లపల్లికి విన్నపించాం : నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో వరదనీటి ఉధృతికి నర్సప్పగూడ, అంతిరెడ్డి గూడ మీదుగా నందిగామ మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. నర్సప్పగూడ, అంతిరెడ్డిగూడ గ్రామాల మధ్యలోని రహదారిలో ఉన్న వంతెనపై వరదనీటి ఉధృతి ప్రమాదకరంగా మారడంతో ఎస్.ఐ దేవరాజ్, మండల అధికారులు కంచె ఏర్పాటుచేసి ఈ రహదారిని మూసివేసి పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు హైద్రాబాద్, షాద్‌నగర్ తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించే నర్సప్పగూడ, అంతిరెడ్డిగూడ తదితర గ్రామాల వాహనదారులు, ప్రజలంతా చేగూర్ మీదుగా రాకపోకలు సాగించాలని అధికారులు సూచించారు. వర్షాలతో ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు.

సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విన్నపించాం



ఫోటో: నందిగామ 14-01: కావలి కృష్ణ – మాజీ సర్పంచ్, నర్సప్పగూడ

ప్రతియేటా వర్షాకాలంలో వరదనీటి మూలంగా నర్సప్పగూడ, అంతిరెడ్డిగూడ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం నందిగామ మండల కేంద్రంతో పాటు షాద్‌నగర్, హైద్రాబాద్ లాంటి ప్రంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు, వివిధ పనులపై రాకపోకలు సాగించే వాహనదారులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇటీవలే షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విన్నపించడం జరిగింది. సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి హామి ఇచ్చారు.

# విద్యార్థులకు ఐడి కార్డులు, టై బెల్టుల అందజేత





కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): కేశంపేట మండలం కొండా రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ అంద జేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్‌గౌడ్ మాట్లా డుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రేమ్‌కుమార్‌గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, చక్రధర్, మల్లికార్జున్, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, దర్శన్, ధశరథ్, అశోక్, ఉదయ్‌కుమార్‌గౌడ్, మహ్మద్, లింగంయాదవ్, నరేష్, సంతోష్, నర్సింహ్మా, శ్రీశైలం, మాధవ్, అరవింద్, ఆశిఫ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి బిసి సేన జిల్లా అధ్యక్షుడి తోడ్పాటు

★మండల కేంద్రానికి చెందిన ఆడబిడ్డ పెళ్ళికి పుస్తె మెట్టెలు బహుకరించిన బిసిసేన జిల్లా అధ్యక్షులు శ్రీనుయాదవ్



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): నందిగామ మండల కేంద్రానికి చెందిన ఏపూరి లక్ష్మమ్మ, రమేష్ దంపతుల కుమార్తె రాజ్యలక్ష్మివివాహానికి తోడ్పాటునిచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు బిసిసేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనుయాదవ్. ఈమేరకు స్థానిక నాయకులతో కలిసి నందిగామలో లక్ష్మమ్మ, రమేష్ దంపతులను కలిసి తనవంతుగా పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల ఐక్యతకు ఉద్యమిస్తూనే సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు తనవంతు తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేసిన సదర్ శ్రీనుయాదవ్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు.

# దర్గాగా వచ్చిన దొంగ పార్కు చేసిన బైక్ ను 3 నిమిషాల్లోనే చోరీ

బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 14):దర్జాగా వచ్చిన దొంగ పార్కు చేసిన జర్నలిస్టు బైక్ ను 3 నిమిషాల్లోనే గుర్తు తెలియని దొంగ చోరీ చేసి అంతే దర్జాగా అదే బైక్ పై దర్జాగా వెళ్లిన సంఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిఐ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలగూడలో నివాసం ఉండే ముత్తయ్య ముదిరాజ్ మహేశ్వరం మండలం రిపోర్టర్ గా పని చేస్తున్నాడు. అతడు ప్రతిరోజు లాగానే బుధవారం ఉదయం 8.20 కి టీఖీ07 ఉం 7056 హీరో ప్లస్ ద్విచక్ర వాహనం పైన అతని పెద్ద బాబును బాలాపూర్ చౌరస్తాలో ఉన్న వాగ్దేవి జూనియర్ కాలేజీలో జర్నలిస్టు డ్రాప్ చేసినట్లు తెలిపారు. అతనికి ఊరికి వెళ్లే పని ఉంటే సాయంత్రం వద్దామని కాలేజీ బైక్ పార్కింగ్ స్థలంలో పార్క్ చేసి ఆర్టీసీ బస్సులో ఊరికి వెళ్లారాని, సాయంత్రం 6 గంటలకు ఊరు నుంచి వచ్చి చూడగా బైక్ కనిపించలేక పోవడంతో చోరికి గురైందని గమనించి కాలేజీ యాజమాన్యానికి విషయం తెలిపారు. వారు సీసీటీవీ ఫుటేజ్ లో చూడగా ముసుగు వేసుకున్నా గుర్తు తెలియని దొంగ 2.17 కి వచ్చి 2:20 కి బైక్ ని ఎత్తుకెళ్లినట్లు నిర్ధారించుకొని, చోరీ చేసిన బైకుతో దర్జాగా కాలేజీ ముందు నుంచే బాలాపూర్ వైపు వెళ్లినట్లు సిసి ఫుటేజ్ ద్వారా బాధితుడు ముత్తయ్య ముదిరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మీర్ పేట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎన్. శంకర్ కుమార్ నాయక్ తెలిపారు.

# శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 14) ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించిన మాజీ కార్పొరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ దంపతులు. గురువారంబండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 4వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని. అమ్మవారిని దర్శించుకున్నారు. అందరిపై అమ్మ అనుగ్రహం ఉండాలని ప్రత్యేక పూజలు చేయించామని మాజీ కార్పొరేటర్ దంపతులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్ , రాజు , సబ్మా మాలిక్ ,ఆలయ కమిటీ సభ్యులు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిపోయిన రైతన్నల పంట పొలాలు

**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14):** దోమ మండల పరిధిలోని గొడగొనిపల్లి, బాస్ పల్లి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యాదయ్య రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించడం జరిగింది.పంట చేతికి రాకముందే వరుణ దేవుడు పంట పొలాలని నీట మునిగిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవ్వడంతో పంట పొలాలు తీవ్ర నష్టం జరగడంతో రైతున్నలుపంట పొలాలని నీట మునిగి లక్షల రూపాయలు నష్టం జరిగిందని వారికి గుర్తు చేశారు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో లబోదిబోమంటున్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాములు నాయక్ అన్నారు. రైతుల సమస్యలు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వానికి చేరవేసి రైతులకు మేలు చేసే విధంగా కృషి చేస్తామని రైతు బాగుంటేనే దేశంబాగుంటుంది అని ఇది ప్రజా పాలన ప్రజలకు ఎప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటారు అని ఎవరు కూడా అధైర్య పడ వద్దని ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరిక,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాలుగోన్నారు.


బాస్పల్లిలో వర్షం దాటికీ దెబ్బతిన్న పత్తి పంట.


గోడుగోనిపల్లిలో అకాల వర్షం దాటికి కొట్టుకపోయిన వరి వేసిన నాటు.

# భారీ వర్షంతో ఉప్పొంగిన వాగులు

## పర్యావేక్షించిన దోమ మండల తహసిల్దార్ గోవిందమ్మ

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపోర్లడమే కాకుండా చెరువులు మత్తడి దుకుతున్నాయి. బుధవారం సాయంత్రం నుంచి దోమ మండల వ్యాప్తంగా వర్షం దంచి కొట్టడంతో వాగులు పొంగిపోర్లి చెరువులు నిండుకుండలా మారాయి. దోమ పెద్ద చెరువు నిండడంతో మత్తడి దుకుతుంది. మండల పరిధిలోని గొడుగోనిపల్లి, పాలేపల్లి, గంజిపల్లి, బ్రాహ్మణపల్లి వాగులు ఉప్పోంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. పరిగి నుంచి మహబుబ్ నగర్ వెళ్లాల్సిన ప్రయాణికులు గొడుగోనిపల్లి సమీపంలోని వాగు ఉద్రుతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గంజిపల్లి వాగు ఉద్రుతంగా ప్రవహిస్తుండంతో గడిసింగాపూర్, దాదాపూర్ వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తహసిల్దార్ గోవిందమ్మ, దోమ ఎస్సై వసంత్, వాళ్ల సిబ్బందితో ఉప తాసిల్దార్ నర్సింలు, ఆర్ ఐ సుదర్శన్, రామచంద్ర రావు, పోలీసులకు, ప్రవహిస్తున్న వాగు ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎవరిని వాగు దాటే ప్రయత్నం చేయొద్దని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వాగుల ఉద్రుతిపై సమాచారాలు ఉన్నత అధికారులకు ఇవ్వాలని తెలియజేశారు.



# అతి భారీ వర్షం వల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి!

- పంచాయతీ రెవిన్యూ అధికారులు గ్రామాల సందర్శించి సర్వే నిర్వహించాలి!!...
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప

**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు14)** మండల పరిధిలోని హాజీపూర్, కిష్టాపూర్, జుంటుపల్లి, పగిడిపల్లి గ్రామాలలో భారీ వర్షం వల్ల దెబ్బతిన్న వరి పొలాలను వ్యవసాయ కార్మిక సంఘం,కేవీపీస్ ఆధ్వర్యంలో పర్యటించారు,ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి. మల్కయ్య మాట్లాడుతూ.... గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల మూలంగా జుంటుపల్లి ప్రాజెక్టు,కిష్టాపూర్ గ్రామ సమీపంలోని చెరువు కాలువల నిర్మాణం అసంతృప్తిగా ఉండడంతో చెరువులోని నీళ్లు వరి చేనులలోకి భారీగా ప్రవహించడంతో వరద నీటి మూలంగా కాలువ దిగువ అనేకమంది పేద రైతులు 25 ఎకరాలు వరి పంటలు తీవ్రమైన నష్టం వాటిలడం జరిగింది అని అన్నారు. గ్రామాలను ప్రభుత్వ అధికారులు వెంటనే సందర్శించి నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరానికి 50 వేల ఆర్థిక సహాయం అందించాలని అదేవిధంగా కాలువ పునర్నిర్మాణానికి కృషి చేయాలని, ప్రస్తుతం వరద నీరు పంట పోలాలకు వెళ్లకుండా సహాయక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నక్కల లక్ష్మప్ప, గుద్దేటి బావప్ప, గుద్దేటి హన్మంతు, కొండాపురం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు సకాలంలో ఇంటి పనులు చెల్లించాలి
## కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 14) :** తూముకుంట మున్సిపాలిటీ ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి, పెనాల్టీ పడకుండా జాగ్రత్త వహించాలని కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్‌కు చెందిన సాదా నాగేందర్ రెడ్డి రూ. 3,39,812/- వాణిజ్యసముదాయాల పన్నును చెల్లించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...... మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్ కుమార్, బిల్ కలెక్టర్ ఏ రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్‌తో ప్రజలకు మెరుగైన సేవలు



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** మేడ్చల్ జిల్లా మజీద్ పూర్ గ్రామంలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జనసురక్ష సంతృప్తి శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీపీఎం పాల్గొన్నారు. కెనరా బ్యాంక్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కొత్తగా జనసురక్ష పథకాన్ని తీసుకువచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ప్రజలకు మంచి లాభాలు ఉన్నాయని, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోవు రోజుల్లో కెనరా బ్యాంకు సౌజన్యంతో మరిన్ని పథకాలు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, జిల్లా సమాఖ్య అధికారిని, ఎల్ డి ఎం సి శివప్రసాద్, కెనరా బ్యాంక్ ఇంచార్జ్ శ్రేయ దాస్ గుప్తా, బ్రాంచ్ అధికారి, FI విభాగం సీనియర్ మేనేజర్ సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## బిజెపి కార్యకర్త వడ్ల వెంకటేశం చారి



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14):** గత రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలందరు అప్రమాదంగా ఉండాలని దారూర్ మండలం మోమిన్ కలాన్ గ్రామం బిజెపి కార్యకర్త వడ్ల వెంకటేశం చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం వేళలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు బయటకు రావద్దని సూచించారు. కురుస్తున్న వర్షాలకు వాగుల వంకలు పొంగుతున్నాయని ప్రమాదకరంగా ఉన్న రోడ్లను దాటా కూడదని తెలియజేశారు. దూర ప్రాంతాల్లో ఏమైనా ఉంటే ప్రయాణం మానుకోవాలని ఇంటి వద్ద జాగ్రత్తలు పాటించాలని వివరించారు. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## బేకరీని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 14):** ఘట్‌కేసర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్ ఎస్ బేకరీని గురువారం మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'వజ్రా టీవీఎస్ షోరూమ్' ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పేట్‌బషీర్ బాగ్, కొంపల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "వజ్రా టీవీఎస్ షోరూమ్"ను గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వజ్రా టీవీఎస్ షోరూమ్ దినదినం వృద్ధిలోకి రావాలని కోరుతూ ప్రోప్రైటర్ దినేష్ కుమార్, వెంకటస్వామిలకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హృదయ పూర్వక శు భాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ప్రోగ్రామ్ నటి వర్ష, మల్కాజిగిరికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు మండల రాధా కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, జెపీసీ వెంకన్న, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







## ఉద్యోగాల పేరిట మోసపోయిన తమకు న్యాయం చేయాలి - రాష్ట్ర ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఆధారిత ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి తమ నుంచి కోటి 40 లక్షలు కాజేసిన వారిపై సిట్ తో సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ పస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడారు. ఆరు నెలలకే పర్మినెంట్ చేస్తారని తప్పుడు ఆర్డర్ కాపీలతో తమను నమ్మించినట్లుగా మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన బాధితులు కె.నాగరాజు, ఎన్ .విజయ రాష్ట్ర తెలిపారు. కరీంనగర్ కు చెందిన బిజ్జిగిరి శ్రీనివాస్, అతని స్నేహితుడు అబ్బోజు శ్రీనివాస్, అతని చెల్లెలు బొజ్జిగిరి శ్యామల ఆరోగ్యశాఖలో(సీనియర్ అసిస్టెంట్)పనిచేస్తుందని కాంట్రాక్ట్ ఆధారిత ఉద్యోగాలిస్తామని తమను నమ్మించారని తెలిపారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని రాంగోపాల్‌పేటలోని సింధికాలనీలో అభ్యుదయ పబ్లికేషన్స్2019 సెప్టెంబర్ నుంచి 2020 జనవరి వరకు 16 మందికి ఉద్యోగ శిక్షణ ఇచ్చారని తెలిపారు. శిక్షణాకాలంలో నెలకు ఒక్కొక్కరికి రూ.6వేల చొప్పున స్టైఫండ్‌ను బాధితుల అకౌంట్‌లో జమ చేశారని వివరించారు. అప్పటికే తాము రూ.40లక్షల చొప్పున బీజ్జిగిరి శ్రీనివాస్, భార్య బుజ్జిగిరి కొమలకు ఇచ్చామని తెలిపారు. ఇది నమ్మిన మా కుటుంబసభ్యులలో కొందరు రూ. 30లక్షలకుపైగానే నగదును బిజ్జిగిరి శ్రీనివాస్ చెల్లెలు బిజ్జిగిరి శ్యామలకు ఇచ్చారని పేర్కొన్నారు. మొత్తం 23 మంది బాధితుల దగ్గర నుంచి రూ.కోటి 40లక్షలు విలువైన నగదులో కొంత బ్యాంక్ అకౌంట్‌ల ద్వారా, మరికొంత నగదును శ్యామలకు అప్పగించారని తెలిపారు. ఉద్యోగ శిక్షణతోపాటు తనను ప్రత్యేకంగా సచివాలయం తీసుకెళ్లి ఓ ఆఫీసర్ దగ్గర ఇంటర్వ్యూ కూడా చేయించారని నాగరాజు తెలిపారు. అప్పటిదాకా తమకు ఉద్యోగాలస్తాయానే ఆశతోనే ఉన్నామన్నారు. కానీ, చివరికి ఉద్యోగ ఆర్డర్ కాపీ నకిలీదని తేలిందన్నారు. తాము మోసపోయామని గ్రహించి 2024 జూ లై 5న రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. కానీ, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.తమను మోసం చేసిన వారిపై వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులు కూడా ఉన్నాయని తెలిసిందన్నారు. తమ ఫిర్యాదుపై పోలీసులను గట్టిగా అడిగితే తమమీదనే కేసు నమోదు చేస్తామని బెదిరించారని వాపోయారు.చివరకు ఎఫ్ఐఆర్ బుక్ చేశారని, కానీ వారిలో ఒక్కరినీ కూడా పోలీస్ స్టేషన్ కి తీసుకరాలేదన్నారు.తాము స్టేషన్ లో వుండగానే మా ముందటనే వారితో పోలీసులు ఫోన్‌లో మాట్లాడారు కానీ, మాకు దొరకడం లేదని తమతో చెప్తున్నారని తెలిపారు. ఇలా ఐదు నెలలు సాగదీస్తూ, చివరకు వారు కండిషన్ బెయిల్ తీసుకొచ్చుకున్నారనీ అన్నారు. ఏమైనా వుంటే కోర్టు లోనే మాట్లాడుకొమ్మని పోలీసులు చెప్పుతున్నారని, ఎ2 ఉన్నటువంటి అబ్బోజు శ్రీనివాసుని ఇంతవరకు పట్టుకో లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, తమను మోసం చేసిన వారిపై సిట్ ద్వారా సమగ్ర దర్యాప్తు చేయించి, సొత్తును రికవరీ చేసి, తమకు న్యాయం చేయాలని వారు వేడుకొన్నారు.

## బాలికలకు శానిటరీ ప్యాడ్స్ వితరణ ..




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ అశోక్ నగర్ శాఖ ఆధ్వర్యంలో హైదర్గూడా లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శానిటరీ పాడ్స్ వితరణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హాజరై బాలికలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలు పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని అన్నారు. ఋతుచక్ర సమయంలో శుభ్రమైన ప్యాడ్స్ వాడుకుంటే, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశమునట్లు చెప్పారు. అనంతరం చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన అగర్వాల్ సమాజ్ నేతలను కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుద్ గుప్తా , అశోక్ నగర్ శాఖ అధ్యక్షుడు సంజీవ్ కుమార్ అగర్వాల్, సెక్రటరీ సత్యనారాయణ గుప్తా, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ అగర్వాల్ సమాజ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాట్య శోభ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శాస్త్ర సంగీత సాహిత్య సమ్మే ళనం చందానగర్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో 11 వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు.చావాలి బాల త్రిపుర సుందరి ఎన్ జ్ఞానమయి శ్రీనివాస్ యాదవ్ డా. కోమల్ కపూర్ సైంటిస్ట్ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.నాట్యా శోభతో గానసభ మురిసింది.

## యువజన దినోత్సవం ముగింపు వేడుకల్లో పురస్కారాల ప్రధానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల ఆగస్టు 19న ఉదయం 10 గంటలకు అబిడ్స్, బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు 20 25 మరియు జాతీయ ఐక్యత అవార్డు 20 25 ను వివిధ రంగాలలో సమాజ సేవలో సేవలందిస్తున్న వారికి ఎంపిక చేశామన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ మరియు మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, శాసనమండలి సభ్యులు బుగ్గారపు దయానంద్ గుప్తా, జాతీయ బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దండ్రు కుమారస్వామి, ప్రముఖ విద్యావేత్త మరియు పర్యావరణం వేత్త వైద్య రత్న లైన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సభాధ్యక్షులుగా నిర్వహిస్తారని, డిస్టిక్ చైర్ పర్సన్ జంతు సంరక్షణ లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ గౌరవ అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా సందర్భంగా డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నిజాంబాద్ శ్రీ కెపి శరత్, ప్రముఖ సంఘ సేవకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పల్లెబోయిన సబిత ముదిరాజ్, తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్టర్ ప్రొఫెసర్ బండ విద్యావతి, ఆరెకటిక సంఘం జాయింట్ సెక్రెటరీ మంజరి గన్షామ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ శంబేలు శాంతాబాయి, తూర్పుగోదావరి జిల్లా ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ. రాజరాజేశ్వరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇ .శంకర్, మల్కాజ్గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిఎన్ జగన్, సంఘ సేవకులు ఈదా భాస్కర్, సిద్ధి రెడ్డి కందకుంట్ల,అంబర్పేట్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల హెడ్ కానిస్టేబుల్ శ్రీపి రామకృష్ణ ముదిరాజ్, విద్యావేత్త ఫిలోమన్ సర్వేస్టర్, రిదీష్ జాగిదారులకు జాతీయ ఐక్యత అవార్డు 2025 ప్రదానం చేస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా గ్లోబల్ యూత్ అవార్డు 20 25 ను అంగర్ సింగ్ మంత్రి, డాక్టర్ యోగి రాజ్ వైద్య, జే శివశాస్త్రి, మహమ్మద్ ఇనాయత్, కుమారి పి.శోభిత రెడ్డి,పోటెల్ స్వభోద యాదవ్,. మందడి మహేష్ కుమార్ యాదవ్, టి. విద్యాసాగర్ లకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

## బీసీ హాస్టల్ భవన నిర్మాణా భూమి పూజలో ప్రోటోకాల్ రగడ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 14) : ఆమనగల్లు పట్టణంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహ భవన నిర్మాణ విషయంలో ప్రోటోకాల్ కు విరుద్ధంగా బీసీ వెల్ఫేర్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరి ప్రసాద్ ఆరోపించారు. గురువారం ఆమనగల్లు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ కు విరుద్ధంగా నాగర్ కర్నూల్ మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ పేరు పెట్టడం అధికారుల అసమర్థతకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. శిలాఫలకంలో బాలాజీ సింగ్ పేరును ఏ హోదాలో పెట్టడం జరిగిందో అధికారులు స్పష్టం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బీసీ వెల్ఫేర్ అధికారులపై ఒత్తిడి తెచ్చి పెట్టించారా అని అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలి తప్ప అధికారులు ఈ విషయంలో ప్రజా ప్రతినిధులకు భయపడి వారికి తొత్తులుగా మారడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలాగే వ్యవహరిస్తే ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. బాలాజీ సింగ్ పదవిపోయి సంవత్సరం గడిచిపోయిందని, కానీ ఆయన పేరు పెట్టడం ప్రోటోకాల్ కు విరుద్ధం అని అన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్, పేరు లేకుండా ప్రోటోకాల్ పాటించక పోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో బిజెపి కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, పద్మ ప్రశాంత్, రవి రాథోడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎం పి డి ఓ, తహశీల్దార్ హెచ్చరిక



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు:14): మండల కేంద్రము లో బుదవారం నాడు రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని అన్ని గ్రామాల లో నీ ప్రజలకు తెలియజేయు నది అందరూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు తహశీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల లో నీ వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి అని తహశీల్దార్ జగదీశ్వర్ ఎవ్వరూ వాగులు, కాలువలు, దటవదని ఆయన కోరారు. ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్ల నుండి వెళ్లి తాత్కాలికంగా దగ్గరలో వున్న కమ్యూనిటి హాల్లో కానీ, దేవాలయ గుడిలో కానీ పాఠశాలలో కానీ ఈ రెండు మూడు రోజు లు బస చేయాలని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం కురిసే భారీ వర్షాల కారణంగా శిథిలమైన ఇండ్లు కూలిపోయి పరిస్థితి ఉందని ముందు జాగ్రత్తగా ఉండాలి అని ఆయన అన్నారు. మండలం లో ఉన్నా నోటిపై చెరువులను, మరియు రోడ్లను నేను, స్థానిక తహశ్లీర్ జగదీశ్వర్ లం కలసి ప్రత్యక్షంగా పరిశీలించా మని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. గుబ్బం పల్లి ఊర చెరువు, రావీర్యల ఎటి చెరువు ను, చేగిరెడ్డి ఘనపూర్, లక్ష్మి దేవి పల్లి గ్రామాల చెరువులను, కాలువల గురించి పై అధికారులకు రిపోర్టులను పంపించామని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హనుమంత్ రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 14)వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. యాచారం మండలం, కొత్తపల్లి తాండకు చెందిన జాతావత్ రోజా, ఆమె భర్త పిల్లలతో కలిసి తుక్కుగూడ ప్రాంతానికి వచ్చి నివసిస్తున్నారు. ఆమె భర్త సంజీవ (35) చిట్ ఫండ్ వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో ఆమె భర్త గత కొన్ని రోజులుగా వ్యాపారంలో ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాడు. ఈనెల 10న జాతావత్ రోజా ఉదయం 5:గంటలకు నిద్ర లేచి చూడగా తన భర్త ఇంట్లో కనిపించలేదు. దీంతో ఆమె తన భర్త గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోవడంతో, జాతవత్ రోజా పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రపంతంగా ఉండాలి...

**బొంరాస్ పేట్, దుద్యాల్ తహసిల్దార్ పద్మావతి, కిషన్ నాయక్**



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొంరాస్ పేట్, దుద్యాల్ తహసిల్దార్ లు పద్మావతి, కిషన్ నాయక్, లు గురువారం నాడు మండల ప్రజలకు, రైతులకు ఒక ప్రకటనలో సూచించారు. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా. వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో, గురువారం శుక్రవారం వికారాబాద్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ వికారాబాద్ గారి ఆదేశాల మేరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, రైతులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో ప్రజలు ఎవరు ప్రయాణాలు, టూర్లు లాంటివి ఉంటే వాయిదా వేసుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలు నిండుకుండలా మారి ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉంటుందని, పొంగిపొర్లుతున్న వాగులను, ఉధృతంగా ప్రవహిస్తున్న అలుగును దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. నిండిన చెరువులు కుంటలను చూడడానికి ఎవరో వెళ్లకూడదని, ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే వెళ్ళినచో తగు జాగ్రత్తలు పాటిస్తూ సూచిక బోర్డులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు తమ పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి, విద్యుత్ స్తంభాలను, వైర్లను రైతులు చేతులతో తాకకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.నీరు నిల్వ ఉన్న విద్యుత్ స్తంభాలను పట్టుకోకుండా, దూరం నుండి వెళ్లాలని సూచించారు, పురాతన శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలో ప్రజలు ఉండకుండా ఖాళీ చేసి వేరే ఇళ్లలో ఉండాలని సూచించారు. అధికారుల ప్రత్యేక ంగా తమ ఏరియాలలో ఉన్న చెరువులను కుంటలను సందర్శించి ప్రమాద అంచులలో ఉన్న ఆనకట్టలను పరిశీలించి ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** కుల్కచర్ల మండల కేంద్రంలో ఈనెల 18న సోమవారం ఉదయం 10 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి పురస్కరించు కొని బస్టాండ్ దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం దగ్గర జయంతి ఉత్సవాలు జరుగుతాయని మండల గౌడ సంఘం నాయకుడు పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు కుల సంఘాలు, యువజన సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల గౌడ సంఘం




నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణ య్య గౌడ్,ప్రధానకార్యదర్శి. మహేశ్వరం రాముల గౌడ్, గౌరవ అధ్యక్షులు, జోగు వెంకటయ్య గౌడ్, సంఘం కార్యదర్శి, చెవిటి వెంకటేష్, యూత్ విభాగం అధ్యక్షులు కాంగారి బాలు గౌడ్, పరిగి తాలూకా టీయూడబ్ల్యూజేఐజేయు అధ్యక్షులు ఆంధ్రజ్యోతి శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చలో పరిగి కార్యక్రమానికి వేల సంఖ్యలో తరలి రావాలి

**ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు**

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14): ఈ నెల 16న పరిగి పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పర్యటించనున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ... వృద్ధులు, వికలాంగులు, వితంతువులతో పెద్ద ఎత్తున పరిగి పట్టణంలోని శారద గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ, అధ్యక్షులు పిల్లి కండ్ల ఆనంద్, పలు గ్రామాలలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కులకచర్ల మండల



ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముజాహిద్ పూర్, అంతారం, బొమ్మిరెడ్డి పల్లి, బండవెల్లికిచర్ల గ్రామాలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెద్ద ఎత్తున వేల సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొంపల్లి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కొదురుటి భాను ప్రకాష్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆటో ఢీ... వ్యక్తి మృతి

**కీసరలో రోడ్డు ప్రమాదం గాంధీకి తరలించినా నిలువని ప్రాణాలు**



మృతుడు జూపల్లి మహేష్ (ఫైల్ ఫోటో)

**కీసర,మేజర్ న్యూస్ ఆగస్టు 14:** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకొని కూలి పనులు చేసుకునే ఓ వ్యక్తి బుధవారం రాత్రి మృతి చెందాడు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఆగస్టు 13న సాయంత్రం 7.30 గంటల సమయంలో జూపల్లి మహేష్ (52), కూలి, కీసర గ్రామానికి సరుకులు కొనుగోలు చేసి సైకిల్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా, జలాల్‌పురం సుధాకర్ రెడ్డి ఇంటి సమీపంలో రోడ్డు దాటే ప్రయత్నంలో TS-24-T-8223 నంబర్ గల ఆటోను డ్రైవర్ నిర్లక్ష్యంగా, అధిక వేగంతో నడిపి ఢీకొట్టాడు.దీంతో మహేష్ రోడ్డుపై పడిపడి తలకు తీవ్ర గాయాలు పొంది అపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్థానికులు 108 అంబులెన్స్ సాయంతో గాంధీ ఆసుపత్రి, సికింద్రాబాద్‌కు తరలించగా, రాత్రి 11.17 గంటలకు చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. గురువారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు క్రైమ్ నం. 605/2025, సెక్షన్ 106(1) BNS కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కీసర ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.

## తిరుపతిలో భజన చేయడం పూర్వజన్మ సుకృతం ద్యాచారం జై హనుమాన్ భజన మండలి



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14):** తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తన చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ద్యాచారం గ్రామ జై హనుమాన్ భజన మండలి అధ్యక్షులు అనంతయ్య అన్నారు. వికారాబాద్ మండలం ద్యాచారం గ్రామం నుంచి జై హనుమాన్ భజన మండలి వారు బుధవారం,గురువారం సాయంత్రం, ఉదయం తిరుమల తిరుపతిలో భజన కార్యక్రమం నిర్వహించారు.అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా ఈ భజన చేశామని,స్వామి వారి సేవలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే భజన చేసే అవకాశం రావాలని అధ్యక్షులు అనంతయ్య దేవుణ్ణి కోరుకున్నారు.ఈ భజన కార్యక్రమంలో గ్రామస్తులు భజన మండలి సభ్యులు మహేందర్,ప్రభులింగం, శంకరప్ప, సంగమేశ్వర్,నర్సింహులు, బాలయ్య, లక్ష్మయ్య,శేఖర్,రాములు ఉన్నారు.

# బీజేపీ వికారాబాద్ జిల్లా బాడీలో తాండూరుకు చెందిన నేతలకు చోటు...

**నియామక పత్రాలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు**



నియామకం పత్రాలు అందుకుంటున్న బీజేపీ నేతలు.

**తాండూరు ,మేజర్ న్యూస్ ఆగస్టు 14):**భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కార్యవర్గంలో తాండూరు కు చెందిన పలువురు బీజేపీ పార్టీ నేతలకు అవకాశం దక్కింది. పార్టీ లో చురుకుగా పాల్గొనే వారికి వివిధ పోస్ట్ లల్లో అవకాశం కల్పించారు. తాండూరు టౌన్‌కు చెందిన సుదర్శన్ గౌడ్ కు, గౌతపూర్‌కు చెందిన పటేల్ సాయి రెడ్డికి ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిలుగా పటేల్ విజయ్ కుమార్, జూంట్టి పల్లీ వెంకట్, లావణ్య లకు అవకాశం కల్పించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచంద్రరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రాజ శేఖర్ రెడ్డి వారి వారికి నియామకం పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పార్టీ అభివృద్ధి కోసం తాము మరింత కృషి చేస్తాం అని, తమకు అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు వారు ధన్యవాదములు తెలిపారు.

# బిజెపి ఐటి సెల్ ఇన్చార్జిగా రవీందర్..



**పూడూర్ మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** బిజెపి జిల్లా ఐటీ సెల్ ఇంచార్జి,ఆఫీస్ బేరర్గా రవీందర్‌ను నియమిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఐటీ సెల్ ఇన్చార్జి రవీందర్ మాట్లాడుతూ.. అధిష్టానం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. అందర్నీ కలుపుకొని పోయి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి రుణపడి ఉంటారని అన్నారు.జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- బిజెపి వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు



**దారూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు డిమాండ్ చేశారు. గురువారం ఆయన ధారూర్ మండలం గురుదొట్ల గ్రామంలో గల గురుదొట్ల చెరువు కు గండి పడిందని తెలుసుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గురుదొట్ల చెరువు గండిపడి చాలా నీళ్లు పోయి, రైతుల పొలాలలోని వరి పంట పొలాలు మొత్తం నీట మునిగి పాడైపోయిందని అన్నారు.ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యానికి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, గ్రామస్తులు, రైతులు,తదితరులు ఉన్నారు.



# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**బొంరాస్‌పేట్,మేజర్‌న్యూస్(ఆగస్టు14):** జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బొంరాస్ పేట్ పెద్ద చెరువు లోకి పైన ఉన్న మెట్లకుంట ఎల్లమ్మ చెరువు, ఏర్పు మల్ల కాకరవాణి ప్రాజెక్టులు గత నాలుగు రోజుల క్రితమే ముత్తటి దుంకి భారీగా బొంరాస్ పేట్ పెద్ద చెరువు లోకి నీళ్లు రావడం, మంగళవారం రాత్రి భారీగా కురిసిన వర్షంతో, గురువారం తెల్లవారుజామున పెద్ద చెరువు ముత్తడి దుంకి మండల కేంద్రం నుండి తుంకిమెట్ల వెళ్లి రహదారిలో ప ఉన్న నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి కింద పాత వంతెన పై నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును గురువారం నాడు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అత్యవసరం అనుకుంటేనే తప్ప బయటకి బయటకు రావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా, లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజల నివసిస్తూ ఉంటే ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ పద్మావతి, ఇన్చార్జి ఎంపీడీవో వెంకన్న గౌడ్, సీఐ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎస్సై, రెవెన్యూ సిబ్బంది శ్రీకాంత్, పంచాయతీ సెక్రటరీ వెంకటయ్య, తదితరులుపాల్గొన్నారు.

# ముత్తడి దుంకిన బొంరాస్ పేట్ పెద్ద చెరువు...



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):**
బుధవారం రాత్రి భారీగా కురిసిన వర్షాల నేపథ్యంలో బొంరాస్ పేట్ పెద్ద చెరువు ముత్తడి చెరువు నిండడంతో మండల కేంద్రానికి చెందిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అలుగు మారడంతో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు భారీగా చెర్రీ కోలాహలం చేశారు. మరికొందరైతే అలుగు నుండి పారుతున్న చేపలను పట్టుకునేందుకు భారీగా జనాలు గుమ్మిగూడి చేపలు వేట చేశారు. అటువైపు బీజాపూర్ నేషనల్ హైవే 163 జాతీయ రహదారి గుండా పోయే వాహనదారులు సైతం తమ వాహనాలను ఆపి చూసి వెళున్నారు. ఇది ఇలాగ ఉండగా ముత్తడిదుంకి అలుగు ఉధృతంగా పారడంతొ బొంరాస్ పేట్ తుంకిమెట్లకు రాకపోకలు నిలిచిపోయాయి, పొలాలకు రాత్రి పూట వెల్లిన రైతులు, తిరిగి ఇళ్లకు చేరుకోవడానికి, ఉదయం పూట పొలాలకు వెళ్లడానికి నాన్న ఇబ్బందులకు గురయ్యారు. ఆటోలో ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లకపోవడంతో చేసేది లేక అక్కడే గంటల తరబడి వేసి ఉన్నారు. వంతెన పక్కన నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు పూర్తికాక పోవడంతో బ్రిడ్జిపై ప్రజల కాలినడకగా రాకపోకలు సాగించకుండా అడ్డుగా గొయ్యి తవ్వడంతో చేసేది లేక, కొంత మంది రైతు, ప్రజలు తమ ద్విచక్ర వాహనాలు, ఆటోలో ఎక్కడివి అక్కడే ఆపి ఒకరినొకరు ఆసారగ పట్టుకొని, భయం భయంతో వాగు దాటారు. భయంతో మరికొందరు చేసేది లేక ఎక్కడ వారు అక్కడే ఆగిపోయారు. వీటితోపాటు మెట్లకుంట ఎల్లమ్మ చెరువు నుండీ భారీగా పెద్ద చెరువు అలుగు మారడంతో గ్రామం నుండి బురితండ, మైసమ్మ గడ్డ తండా లకు, చెందిన ప్రజలు, ఆటు పొలాలకు వెళ్లే రైతులకు వెళ్లి వచ్చే వారికి సైతం తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి చేసేది లేక రైతులు ఇళ్లకే పరిమితమయ్యారు, ఉదయం 11 గంటల సమయానికి ఉధృతం తగ్గడంతో రైతులు యధావిధిగా తమ పొలాలకు రాకపోకలు సాగించారు.

# నీటి గుంతలో పడి వ్యక్తి మృతి...

## – గంతల్లో శవం కనింపించడంతో పోలీసులకు పిర్యాదు చేసిన గ్రామస్థులు


పెద్దేముల్ మండల చైతన్యనగర్ వద్ద నీటి గుంతల్లో పడిన తేలిన శవం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 12)ః
నీటి గుంతల్లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి.మహబుబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కొండాపూర్ గ్రామానికి చెందిన మర్పల్లి ఆంజిలయ్య (45)లు బతుకు దెరువు నిమిత్తం హైద్రాబాద్‌తో పాటు పలు ప్రాంతాలకు వెల్లి కూలి పనులు చేసుకోని కాలం గడుపుతున్నారు. మంగళవారం తన భార్య లక్ష్మి పెద్దేముల్ మండల చైతన్యనగర్ గ్రామంలో ఉన్న సోదరుడికి రాఖీ కట్టెందుకు భర్త ఆంజిలప్ప, కుతురుతో కలసి పెద్దేముల్ మండల చైతన్య నగర్ గ్రామానికి బయలు దేరారు. చైతన్యనగర్ గ్రామానికి వెళ్లెందుకు వీరు మంబాపూర్ బస్టాప్‌లో బస్సు నుండి దిగారు.బస్సు దిగిన వెంటనే ఆంజిలయ్య బార్య, కుతురుకు ఇంటికి వెళ్లమని చెప్పాడు. వారు అందరం కలసి వెళుదామని వెనుకంజ వేశారు. అయిన ఆంజిలప్ప తాను తరువాత వస్తానని చెప్పి వారిని ఇంటికి పంపించాడు.తరువాత అతడు మంబాపూర్ గ్రామంలో మద్యం సేవించి సుమారు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న చైతన్యనగర్‌కు కాలీ నడుకన భయలు దేరాడు.చైతన్యనగర్ వెళ్లె రోడ్డు పక్కన గుంతలో పడిపోయాడు. రాత్రికి అయిన ఆంజిలప్ప ఇంటికి రాకపోవడంతో భార్య లక్ష్మి ఫోన్ చేసిన స్వీ, ఆఫ్ అని వచ్చింది. తెలసిన వారికి అడిగిన సరైన సమాదానం రాలేదు. మంబాపూర్ వచ్చిన వెతికిన కనబడలేదు. దీంతో భార్య లక్ష్మి తన భర్త సోవత గ్రామ మైన గండీడ్ మండల కొండాపూర్ గ్రామానికి వెళ్లి ఉంటారని భావించారు.గురువారం ఉదయం మంబాపూర్ గ్రామం శివారులోని చైతన్యనగర్‌కు కాళీ నడుకన దారిల్లో వెళ్లె మార్గంలో గల గుంతల్లో శవం కనిపించడంతో గ్రామస్థులు పెద్దేముల్ పోలీసులకు పిర్యాదు చేశారు.దీంతో ఈ విషయం తెలసుకున్న ఆంజిలయ్య భార్య లక్ష్మి గంత వద్దకు వెళ్లి అక్కడ ఉన్న చెపుప్పలను చూడగా తన భార్తవి ఉందని చెప్పడంతో పోలీసులు వచ్చి గుంతలో ఉన్న శవంను భయటకు తీశారు. ఆ శవం తన భర్తదే అని గుర్తించి అమోబోరున విలపించింది.మృతుడి భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దార్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుకుమార్ పెర్కోన్నారు.



## భూ ప్రకంపనాలు-ప్రజలు భయంతో పరుగులు..
## ● భయాందోళన చెందవలసిన అవసరం లేదు ● ఎంపీడీవో పాండు



**పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని దేవనోని గూడా గ్రామంలో ఈ తెల్లవారుజామున 3.55 గంటలకు భూప్రకంపనాలు సంభవించినట్లు స్థానికులు తెలిపారు.సుమారుగా 3 సెకండ్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు భయంతో పరుగులు తీసినట్లు గ్రామస్తులు పెద్దిని ఆంజనేయులు,యు.చిన్న నారాయణ, యు.పరమయ్యలు తెలిపారు.భయంతో బయటికి పరుగులు తీసిన వీరు అధికారులకు నాయకులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. మండల అభివృద్ధి అధికారి పాండు గ్రామంలో పర్యటించి భూప్రకంపనాలకు సంబంధించిన విషయాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన పలు విషయాలు వెల్లడించారు.శబ్దం గాని వినికిడి గాని ఏ వస్తువులు కదలికలు గాని జరగలేదని తెలిపారు.ప్రజలు భయంతో పరుగులు తీసినట్లు తెలిపారు.భూకంపం సంభవించినట్లు ప్రజలు భ్రమపడ్డారని అన్నారు.ఇట్టి విషయమై సమగ్ర విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సుందర్,పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలలో గౌడన్నలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి
## ● బాలగోని వెంకటేష్ గౌడ్ ● సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సభ్యునిగా బాలగోనిని నియమించిన రాష్ట్ర ప్రభుత్వం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 14):** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీలో టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్‌ను కన్వీనర్‌గా నియమిస్తూ గురువారం రాష్ట్ర వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ కార్యదర్శి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ నెల 18న రవీంద్రభారతిలో నిర్వహించు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకల సందర్భంగా పోచారం మున్సిపాలిటీ వరిధి అన్నోజిగూడకు చెందిన బాలగోని వెంకటేష్ గౌడ్ ను ఉత్సవ కమిటీ కన్వీనర్ సభ్యుడిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. గౌడన్నలు పెద్ద ఎత్తున పాల్గొని పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునించారు.

## తెగిన గురుదోట్ల చెరువు కట్ట



**ధారూర్,మేజర్ న్యూస్ (ఆగస్టు 14):**
మండల పరిధిలోని గురుదోట్ల చెరువు కట్ట భారీ వర్షాల కారణంగా బుధవారం అర్ధరాత్రి తెగిపోయింది.ఈ ఘటనతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వరద నీరు వచ్చి చేరింది.దీంతో గురుదోట్ల,అంపల్లి గ్రామాల ప్రజలు భయంతో వణికిపోయారు.విషయం తెలుసుకున్న ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్ చెరువు దగ్గరకి చేరుకొని పరిశీలించారు. చెరువు వైపు ఎవరు వెళ్లకుండా బారికేట్లు ఏర్పాటు చేశారు.